

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 343 | హైదరాబాద్ | శనివారం | 31-05-2025 | పేజీలు: 08 | వెల 4/-


## ఈటలతో హరీశ్ సీక్రెట్ మీటింగ్! కేసీఆర్‌లో టెన్షన్!

ఈటలను షామీర్‌పేటలో కలిసిన హరీశ్‌రావు

ఈక్వేషన్ మారిపోతుందా?

రాజేందర్ రఫ్ఫాడిస్తారా?

ఈటల చేతిలో కాళేశ్వరం గుట్టు?

ఒక ఫామ్ హౌస్‌లో సీక్రెట్‌గా కలిశారు

ఈటలకు టఫ్ టాస్క్..



2

## కిడ్నీ రాకెట్ మాఫియాలో విస్తుపోయే అంశాలు..

### భారత్‌లో కిడ్నీ దందా నడిపిన శ్రీలంక వాసి..!

కిడ్నీ రాకెట్ మాఫియాలో కొనసాగుతున్న అరెస్టుల పర్వం

కొనసాగుతున్న దర్యాప్తులో విస్తుపోయే అంశాలు

సరూర్‌నగర్‌లో అలకనదం హాస్పిటల్ కేంద్రంగా కిడ్నీ రాకెట్

సరూర్‌నగర్ పోలీసులు నమోదు చేసిన ఈ కేసును, ఇటీవలే సీఐడీకి బదిలీ

ఇప్పటి వరకు 13మంది అరెస్ట్ మరో ఏడుగురి కోసం గాలింపు

కిడ్నీ రాకెట్ సూత్రధారి పవన్ అలియాస్ లియోన్ శ్రీలంక నుంచే దందా

శ్రీలంకలో ఓవైపు కేసినో నిర్వహిస్తూనే, మరోవైపు భారత్‌లో కిడ్నీ దందా



2

## కవిత ఎపిసోడ్‌పై స్పందించొద్దు..

కవిత ఎందుకు జైలుకు పోయింది?

బీఆర్ఎస్ వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి?

అది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య

వాళ్ల డ్రామాలో మేం భాగస్వామ్యం కాము

ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు



2

## మచ్చిక మంత్రాంగం!

ఒకేసారి అధిష్ఠానంతో, రాష్ట్రనేతలతో వైరం వద్దనుకున్న సీఎం

మంత్రులను ప్రసన్నం చేసుకునేందుకు రేవంత్‌రెడ్డి యత్నం

అకస్మాత్తుగా డిన్నర్ మీట్ మర్మమేమిటంటున్న పార్టీ నేతలు

ఏడాదిన్నర పాలనలో తొలిసారి మంత్రులకు ఆతిథ్యం

కలిసి పనిచేసుకుందామంటూ సహచరులకు సంకేతాలు



2

## దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానం..

సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్దాలను ప్రచారం చేస్తున్నారు

దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానం

మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారు

కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాక్ పాట పాడుతున్నారు

కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుంది

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం



2

## "జాబితా ఫైనల్ అయ్యింది"..

వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా

ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక

ఇందిరమ్మ ఇళ్ల పై మంత్రి కీలక ప్రకటన..



2



## కవిత చెల్లని రూపాయి

మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి..

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం?

కుండబద్దలు కొట్టిన రఘునందన్!

3

## ఎట్ల చేద్దాం అల్లుడా? నువ్వే చెప్పు మామా..! ఫాంహౌజ్‌లో కలవరం!

ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో ముగిసిన కేసీఆర్, హరీష్‌రావు భేటీ

సుమారు మూడున్నర గంటలపాటు సాగిన సమావేశం

కాళేశ్వరం కమిషన్ ఏర్పాటుపై కేసీఆర్ సమీక్ష



2



# కవిత ఎపిసోడ్‌పై స్పందించొద్దు..

- కవిత ఎందుకు జైలుకు పోయింది?
- బీఆర్ఎస్ వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి?
- అది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య
- వాళ్ళ డ్రామాలో మేం భాగస్వామ్యం కాము
- ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):**

కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు. . తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు.

అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణ, ఆ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కొట్లాటపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం..” అని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఎట్ల చేద్దాం అల్లుడా? నువ్వే చెప్పు మామా..!
# ఫాంహౌజ్‌లో కలవరం!

**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):**

మామ, అల్లుడు తెగ మంతనాలు చేస్తున్నారు. ఎప్పుడూ లేనిది పదే పదే ఫాంహౌజ్‌కు వెళ్తున్నారు హరీశ్‌రావు. ఇప్పటికే మూడుసార్లు కలిశారు. శుక్రవారం సుమారు మూడున్నర గంటల పాటు ఇద్దరూ చర్చలు జరిపారు. కవిత లొల్లిపై మాట్లాడారా? కాళేశ్వరం కమిషన్ నోటీసులపై చర్చించారా? కేటీఆర్ అమెరికాలో ఉన్న టైమ్‌లో కేసీఆర్, హరీశ్‌ల భేటీ కీలకంగా మారింది. కవితకు షోకాజ్ నోటీసులు ఇస్తారా? పార్టీ నుంచి పంపించేస్తారా? పిలిచి బుజ్జగిస్తారా? అనే దానిపై క్లారిటీ లేదు.

కలవరం పెరిగిందా?

తెలంగాణ చాణక్యుడు కేసీఆర్, ట్రబుల్ షూటర్ హరీశ్‌రావులు ఇద్దరూ కలిసి.. కాళేశ్వరం కేసు నుంచి ఎలా బయటపడాలా? అని వ్యూహాలు రచిస్తున్నారని అంటున్నారు. ఎందుకంటే ఆ కేసు ఉచ్చు గట్టిగానే బిగుసుకుంది మరి. జూన్ 5న కేసీఆర్ విచారణకు రావాల్సి ఉంది. జూన్ 9న హరీశ్‌రావు వంతు. అందుకే ఆ ఇద్దరిలో కంగారు పెరిగిందని అంటున్నారు.

**ఎల్ అండ్ టీ లేఖనే ఆయుధమా?**

కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై హరీశ్‌తో కేసీఆర్ సమీక్షించినట్టు తెలుస్తోంది. విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై ఆ ఇద్దరూ చర్చించారట. కాళేశ్వరంపై NDSA ఇచ్చిన రిపోర్టును ప్రాజెక్టును నిర్మించిన L&T సంస్థ తప్పుబడుతూ ఇటీవలే లేఖ రిలీజ్ చేసింది. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ వాదననే తాము కూడా కమిషన్ ముందు ప్రస్తావించాలని నిర్ణయించినట్టు సమాచారం. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యే వరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు.. వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్‌ను కేసీఆర్ కోరనున్నట్టు తెలుస్తోంది.

**కమిషన్ ఖతర్నాక్ ఎంక్వైరీ**

కాళేశ్వరం కమిషన్ ఇప్పటికే విచారణను దాదాపు పూర్తి చేసింది. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కమిషన్ సుమారు 400 పేజీలతో కూడిన నివేదిక రెడీ అయింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల విచారణ తర్వాత ఎంక్వైరీ ముగించబోతోంది. మే చివరి వారంతో కమిషన్ గడువు ముగియాల్సి ఉండగా.. మరో రెండు నెలలు పొడగించింది ప్రభుత్వం. ఆధారాలన్నీ రెడీగా ఉన్నాయి. 100 మందికి పైగా అధికారులు, ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లు ముందుగానే సేకరించారు. నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులు,



హైడ్రాలజీ నిపుణులు, CAG అధికారులను విచారించారు. విజిలెన్స్, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికలను పరిశీలించారు. కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ ద్వారా సాక్ష్యాలను లోతుగా పరిశీలించింది. ఇంజనీర్లు, IAS అధికారులు, మాజీ ENCలు, చీఫ్ ఇంజనీర్లను ప్రశ్నించారు. బ్యారేజీల స్థల ఎంపిక, డిజైన్ మార్పులు, నిర్మాణ హడావుడి వంటి అంశాలపై కంప్లీట్ మేటర్ సేకరించింది కమిషన్.

**కేసీఆర్ గెట్ రెడీ..**

ఇంత పకడ్బందీగా వ్యవహారం నడిపిన కమిషన్.. ఇప్పుడు కేసీఆర్ కు సంధించబోయే ప్రశ్నల విషయంలో ఇంకెంత అలర్ట్ గా ఉంటుందో చెప్పనవసరం లేదు. కమిషన్ కేసీఆర్ ముందుంచే డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఏంటి? వాటికి మాజీ సీఎం జవాబులు ఎలా ఉండబోతున్నాయ్ అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్. క్వశ్చన్ టు ఆన్సర్ రెడీ చేసుకుంటున్నారు కేసీఆర్. అందుకే ఎర్రవెల్లి ఫాంహౌజ్ లో మాజీ మంత్రి హరీష్ రావుతో విడతల వారీగా భేటీ అవుతున్నారు. ఏం చెప్పాలి.. ఎలా కౌంటర్ ఇవ్వాలి. ఎలా డిఫెండ్ చేసుకోవాలి.. ఎలా జస్టిఫికేషన్ ఇచ్చుకోవాలి.. ప్రాజెక్టు ఎలా ఉపయోగపడిందో చెప్పాలి.. ఇలాంటివన్నీ హైలెట్ చేసేందుకు రెడీ అవుతున్నారు కేసీఆర్.

# ఈటలతో హరీశ్ సీక్రెట్ మీటింగ్!..
# కేసీఆర్‌లో టెన్షన్!

- ఈటలను షామిర్‌పేటలో కలిసిన హరీశ్‌రావు
- ఒక ఫామ్ హౌస్‌లో సీక్రెట్‌గా కలిశారు
- ఈక్వేషన్ మారిపోతుందా?
- ఈటల చేతిలో కాళేశ్వరం గుట్టు?
- రాజేందర్ రఫ్ఫాడిస్తారా?
- ఈటలకు టఫ్ టాస్క్..

**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను రహస్యంగా కలిశారు. హైదరాబాద్ శివారు ఓ ఫాంహౌజ్‌లో వారిద్దరూ మీట్ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సంచలన ఆరోపణలు చేశారు.

**ఈక్వేషన్ మారిపోతుందా?**

ఇదేమీ మామూలు కామెంట్ కాదు. స్టేట్ పాలిటిక్స్‌ను షేక్ చేసే లీక్. చేసింది అధికార పార్టీ అధ్యక్షుడు కాబట్టి.. ఆయన మాటలను లైట్ తీసుకోలేం. ఏదో వేక్‌గా అనేశారని భావించలేం. పక్కా సోర్స్ ఉండే ఉంటుంది. ఇంటెలిజెన్స్ రిపోర్ట్ వచ్చే ఉంటుంది. అందుకే, అంత ధీమాగా, పబ్లిక్‌గా ఆ కామెంట్ చేసుంటారు మహేశ్‌కుమార్ గౌడ్. అదే నిజమైతే తెలంగాణలో పొలిటికల్ ఈక్వేషన్స్ అమాంతం మారిపోతాయి.

**ఈటల చేతిలో కాళేశ్వరం గుట్టు?**

జూన్‌లో వరుసగా కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావాల్సి ఉంది కేసీఆర్, హరీశ్, ఈటల రాజేందర్‌లు. ప్రస్తుతానికైతే కేసీఆర్, హరీశ్‌రావులు ఒకేమాట మీదున్నారు. ఫాంహౌజ్‌లో వరుసబెట్టి చర్చలు జరుపుతున్నారు. మరి, ఆనాటి ఆర్థిక మంత్రి ఈటల కమిషన్ ముందు ఏం చెబుతారనేది కూడా అత్యంత కీలకం. ఈటలకు ఆనాటి ప్రాజెక్టు లెక్కలన్నీ బానే తెలిసిఉంటాయి. నిధులు మంజూరు చేసింది ఆయనే కాబట్టి.. ఇంటర్నల్‌గా అసలేం జరిగిందో గుర్తు ఉండే ఉంటుంది. రాజేందర్ ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్నారు. కేసీఆర్‌తో బద్ధ శత్రుత్వం కూడా ఉంది. ప్రస్తుత పరిణామం ఈటలకు గోల్డెన్ ఛాన్స్ అంటున్నారు. దెబ్బ కొడితే.. కేసీఆర్ నేరుగా జైలుకే అని చెబుతున్నారు. అందుకే, కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల రాజేందర్ ఇచ్చే స్టేట్‌మెంట్ మోస్ట్ ఇంపార్టెంట్. అదే కేసీఆర్‌ను కలవర పెడుతోందట.

**రాజేందర్ రఫ్ఫాడిస్తారా?**

ఈటలను కారు పార్టీ నుంచి అవమానకరంగా గెంటేశారు గులాబీ బాస్. కేసులు కూడా పెట్టారు. రాజేందర్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నారు. అనుకోకుండా వచ్చిన ఈ ఛాన్స్‌ను వాడేసుకుని.. తనను ఇరికిస్తే..? ఈ ప్రమాదాన్ని ముందే ఊహించిన కేసీఆర్.. అల్లుడు హరీశ్‌రావును మధ్యవర్తిగా పంపించారని టీపీసీసీ చీఫ్ చెబుతున్నారు. కేసీఆర్ సూచనతోనే హరీశ్.. ఈటలను కలిశారని అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు తాము ఏం చెప్పదలుచుకున్నామో రాజేందర్‌కు బ్రీఫింగ్ ఇచ్చినట్టున్నారు. ఏదైనా ఉంటే తర్వాత చూసుకుందాం.. ముందైతే ఈ గండం నుంచి గట్టెక్కించండంటూ ఈటల దగ్గరకు హరీశ్‌ను రాయబారిగా కేసీఆర్ పంపించారని ప్రచారం జరుగుతోంది. మరి, గులాబీ బాస్ బుజ్జగింపులకు ఈటల లొంగుతారా? పాత పగలు మరిచి కాంప్రమైజ్ అవుతారా? కేసీఆర్‌ను గట్టెక్కిస్తారా? కాళేశ్వరం గుట్టంతా బయటపెడతారా?

**ఈటలకు టఫ్ టాస్క్..**

ఒకవేళ ఈటల రాజేందర్ కేసీఆర్‌కు అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇస్తే అది ఆయనకు, ఆయన పార్టీకి మరింత ఇబ్బందికర పరిస్థితే అవుతుంది. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తారంటు కవిత సైతం కన్ఫామ్ చేసేశారు. ఇప్పుడు ఈటల పాజిటివ్‌గా ఉంటే.. ఆ ఆరోపణలన్నీ మరింత బలంగా మారుతాయి. పార్టీతో పాటు వ్యక్తిగతంగా ఈటల రాజేందర్ ఇమేజ్ కూడా డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే, నెక్స్ ఏం జరగబోతోందనే దానిపై పొలిటికల్ ఇంట్రెస్ట్ పెరిగింది. హరీశ్ లాబీయింగ్‌కు ఈటల తలొగ్గుతారా? ఉన్నది ఉన్నట్టు చెప్పి.. తలెత్తుతారా?

# మచ్చిక మంత్రాంగం!

- ఒకేసారి అధిష్ఠానంతో, రాష్ట్రనేతలతో వైరం వద్దనుకున్న సీఎం
- మంత్రులను ప్రసన్నం చేసుకునేందుకు రేవంత్‌రెడ్డి యత్నం
- అకస్మాత్తుగా డిన్నర్ మీట్ మర్మమేమిటంటున్న పార్టీ నేతలు
- ఏడాదిన్నర పాలనలో తొలిసారి మంత్రులకు ఆతిథ్యం
- కలిసి పనిచేసుకుందామంటూ సహచరులకు సంకేతాలు



**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):**

అధిష్ఠానంతో సంబంధాలు పూర్తిగా క్షీణించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నేతలను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు మొదలు పెట్టారా?, ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ దూకుడుగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మంత్రులతో సఖ్యత పెంచుకునేందుకు తండ్లాడుతున్నారా?, ఒకేసారి అటు అధిష్ఠానంతో, ఇటు రాష్ట్ర నేతలతో వైరం వద్దనుకొని 'మచ్చిక' మంత్రం జపిస్తున్నారా?.. ఈ ప్రశ్నలన్నింటికీ కాంగ్రెస్ వర్గాల నుంచి అవుననే సమాధానమే వస్తున్నది. బుధవారం జరిగిన పరిణామాలే ఇందుకు నిదర్శనంగా పేర్కొంటున్నాయి. మంత్రివర్గ విస్తరణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మూడు రోజులున్నా రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదని కాంగ్రెస్ వర్గాలే చెప్తున్నాయి.

మరోవైపు మంత్రులు సీఎంతో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని సచివాలయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. దీంతో రేవంత్‌రెడ్డికి తన పరిస్థితి అర్థమైందని, ఒకేసారి అటు అధిష్ఠానంతో, ఇటు రాష్ట్ర నేతలతో వైరం మంచిది కాదనే అభిప్రాయానికి వచ్చినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలోనే రాష్ట్ర నేతలను మచ్చిక చేసుకునేందుకు బుధవారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మంత్రులకు, ముఖ్యనేతలకు సీఎం విందు ఇచ్చారని చెప్పుకుంటున్నారు.

**హఠాత్తుగా పిలుపులు..**

విందు విషయం మంత్రులకు బుధవారం ఉదయమే చెప్పినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఎవరు ఎక్కడున్నా రాత్రి వరకు హైదరాబాద్‌కు చేరుకోవాలని స్పష్టం చేసినట్టు సమాచారం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం పర్యటనలో ఉండగా, ఆయన రోడ్డు మార్గంలో వస్తే ఆలస్యమవుతుందనే ఉద్దేశంతో ప్రత్యేకంగా హెలికాప్టర్‌ను పంపారు. ఈ విషయాన్ని భట్టి స్వయంగా వెల్లడించారు. సీఎం ఆహ్వానంతో మంత్రులంతా విందుకు హాజరయ్యారు. దాదాపు రాత్రి 7 గంటల ప్రారంభమైన విందు తెల్లవారుజామున 1:30 గంటల వరకు జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అతిథులంతా వెళ్లిపోయేసరికి 2 గంటలు దాటిందని సమాచారం.

**దూరమైతున్న 'ఢిల్లీ'..**
**మంత్రులతో ఎందుకు లొల్లి?**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నది. రేవంత్ రెడ్డి ఇప్పటివరకు తన మంత్రివర్గ సహచరులకు ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేయలేదు. కనీసం అలాంటి ప్రయత్నాలు కూడా చేయలేదు. పైగా రేవంత్ రెడ్డి వ్యవహార శైలి కారణంగా మంత్రులతో దూరం పెరిగిందన్న ప్రచారం ఉన్నది. ముఖ్యంగా సీనియర్ మంత్రులు సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అధిష్ఠానం పెద్దలు తనను దూరం పెడుతున్నారని సీఎంకు అర్థమైందని, ఈ సమయంలో మంత్రులతో వైరం పెరిగితే అసలుకే మోసం వస్తుందని గ్రహించి, వారితో సర్దుకు పోవాలనే ఆలోచనకు వచ్చినట్టు చెప్పుకుంటున్నారు.

మంత్రులను బుజ్జగించేందుకు 'డిన్నర్ మీట్'ను వేదికగా చేసుకున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. విందులో ఆయన మంత్రులందరితో కలుపుగోలుగా మెదిలారని, తన మనసులోని పలు అంశాలను పంచుకున్నారని ఇచ్చారని చెప్తున్నారు. ఇతర నేతలు వెళ్లిపోయిన తర్వాత ఒక్కో మంత్రితో సీఎం ప్రత్యేకంగా చర్చించారని, సీనియర్ మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయినట్టు తెలిసింది. ఈ సందర్భంగా పలువురు మంత్రులు తమ అభిప్రాయాలను సీఎం ముందు కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారని, సీనియర్లను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం, అధికారులను బదిలీ చేయడంపై ప్రశ్నించారని చర్చ జరుగుతున్నది. దీంతో గతాన్ని మరిచిపోయి, ఇకపై అందరం కలిసి పని చేసుకుందామని సీఎం సంకేతాలు ఇచ్చినట్టు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి.



# కిడ్నీ రాకెట్ మాఫియాలో విస్తుపోయే అంశాలు..

- భారత్‌లో కిడ్నీ దందా నడిపిన శ్రీలంక వాసి..!
- కిడ్నీ రాకెట్ మాఫియాలో కొనసాగుతున్న అరెస్టుల పర్వం
- కొనసాగుతున్న దర్యాప్తులో విస్తుపోయే అంశాలు
- సరూర్‌నగర్‌లో అలకనదం హాస్పిటల్ కేంద్రంగా కిడ్నీ రాకెట్
- సరూర్‌నగర్ పోలీసులు నమోదు చేసిన ఈ కేసును, ఇటీవలే సీఐడీకి బదిలీ
- ఇప్పటి వరకు 13మంది అరెస్ట్ ...మరో ఏడుగురి కోసం గాలింపు

కిడ్నీ రాకెట్ సూత్రధారి పవన్ అలియాస్ లియోన్ శ్రీలంక నుంచే దందా

- శ్రీలంకలో ఓవైపు కేసినో నిర్వహిస్తూనే, మరోవైపు భారత్‌లో కిడ్నీ దందా

**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):**

కిడ్నీ రాకెట్ మాఫియాలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. దర్యాప్తులో విస్తుపోయే అంశాలు బయటకు వచ్చాయి. సరూర్‌నగర్‌లో అలకనదం హాస్పిటల్ కేంద్రంగా కిడ్నీ రాకెట్ కొనసాగింది. సరూర్‌నగర్ పోలీసులు నమోదు చేసిన ఈ కేసును, ఇటీవలే సీఐడీకి బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 13మంది అరెస్ట్ కాగా... మరో ఏడుగురి కోసం గాలింపు చేపడుతున్నారు. కిడ్నీ రాకెట్ సూత్రధారి పవన్ అలియాస్ లియోన్ శ్రీలంక నుంచే దందా నడిపినట్లు తెలిసింది. శ్రీలంకలో ఓవైపు కేసినో నిర్వహిస్తూనే, మరోవైపు భారత్‌లో కిడ్నీ దందా నిర్వహిస్తున్నాడు.

తమిళనాడులో కొందరు ఏజెంట్లను నియమించుకుని ఆర్థిక ఇబ్బందులున్న వాళ్లే టార్గెట్ చేశాడు. ఒక్కో కిడ్నీ మార్పిడికి గ్రహీతల నుంచి రూ 5060 లక్షలు వసూలు చేశారు. దాతలకు రూ.5 లక్షలు, ఆపరేషన్ చేసిన వైద్యులకు రూపాయలు 10 లక్షలు ఇచ్చారు. శ్రీలంక, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరులో దందా సాగించారు. తమిళనాడు , కర్ణాటక , ఆంధ్రప్రదేశ్ , కేరళ , తెలంగాణలో లింకులపై సీఐడీ ఆరా తీస్తోంది. మోస్ట్ వాంటెడ్ పవన్ పై ఇప్పటికే లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.

# దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు
# దేశద్రోహ చర్యతో సమానం..

- సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్దాలను ప్రచారం చేస్తున్నారు
- దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానం
- మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారు
- కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాక్ పాట పాడుతున్నారు
- కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుంది
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):**

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు కాంగ్రెస్ విదేశీ అజెండాను మోస్తుందని విమర్శించారు. సీఎం శిఖండి రాజకీయాలు చేస్తున్నారని.. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదని తెలిపారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేంత వరకు కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని.. దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానమని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారని.. కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాకిస్థాన్ పాట పాడుతున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుందని.. దేశభద్రత, విదేశాంగ వ్యవహారాలను కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పాకిస్థాన్ కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవాలు తెలియకుండా కాంగ్రెస్ నేతలు తప్పుడు కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే.. భారత జాతీయ కాంగ్రెస్‌ను.. కాస్తా పాకిస్థాన్ జాతీయ కాంగ్రెస్‌గా మార్చుకున్నట్లు ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. హస్తం పార్టీది ఎప్పుడూ పాకిస్థాన్ అనుకూల విధానమే అని.. తొలి ప్రధాని నెహ్రూ నుంచి కాంగ్రెస్ ది హిందూ వ్యతిరేక విధానమే అని ఆరోపించారు. పాకిస్థానుతో యుద్ధం చేసిన ఇందిరాగాంధీ పీఓకే పాక్ ఆక్రమిత కశ్మీరును ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ చేసిన చారిత్రక తప్పిదాలను ప్రధాని మోడీ సరిదిద్దుతున్నారన్నారు. కశ్మీరు విషయంలో అమెరికా జోక్యం చేసుకుందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని... యుద్ధాన్ని ఆపమని పాకిస్థాన్ ప్రాధేయపడిందన్నారు. ఉగ్రవాదాన్నీ అంతమొందించేంత వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# “జాబితా ఫైనల్ అయ్యింది”..

- వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా
- ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక
- ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి కీలక ప్రకటన..



**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):**

ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చిట్ చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. చెంచులకు 9200 ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. ఐటిడిఎ ప్రాంతంలో ఉండే నియోజకవర్గాలకు అదనంగా ఇస్తున్నామని వెల్లడించారు. 2 లక్షల 10 వేల ఇండ్లు అర్హుల జాబితా ఫైనల్ అయ్యిందని ప్రకటించారు. 24 వేల ఇండ్లు నిర్మాణం ప్రారంభం అయ్యిందని.. నిర్మాణానికి రూ. 130 కోట్లు చెల్లించామని తెలిపారు. పారదర్శకంగా అర్హుల ఎంపిక చేస్తున్నామని.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట కూడా సమాన స్థాయిలో ఇండ్లు కేటాయింపులు జరుగుతున్నాయన్నారు.

ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఇచ్చే జాబితాలో కూడా 40 శాతం.. అధికారులతో విచారించి ఇండ్లు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. కేటీఆర్ లాంటి వాళ్ళు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్ట్ ఇవ్వలేదన్నారు.. వాళ్ళనే ఎంపిక చేసుకోండి అని అన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నేపథ్యంలో ధరల నియంత్రణకు ఒకటి రెండు రోజుల్లో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేస్తామని, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పని చేస్తుందన్నారు. స్టీల్ రేటు ఏడాది క్రితం నుంచి ఎలా ఉందో అంచనా వేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్.. వరంగల్.. ఖమ్మం.. మహబూబ్ నగర్.. నల్గొండ జిల్లా కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ప్రభుత్వ స్థలంలో కబ్జాలో ఉన్న వాళ్లకు పట్టాలు ఇచ్చి ఇండ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.



# కొత్తగూడెంలో 17 మంది మావోయిస్టుల లొంగుబాటు

**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):** కొత్తగూడెంలో 17 మంది మావోయిస్టు సభ్యులు జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడారు. లొంగిపోయిన వారిలో ఏసీఎం క్యాడర్‌కు చెందిన ఇద్దరు, పార్టీ సభ్యులు నలుగురు, మిలీషియా సభ్యులు 11 మంది ఉన్నట్లు వివరించారు. ఏజెన్సీ ప్రాంత వాసుల్లో మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం సన్నగిల్లిందన్నారు. తెలంగాణలో మావోయిస్టులకు ఆశ్రయం ఉండే పరిస్థితులు లేవని చెప్పారు.

విశ్వసనీయ సమాచారంతో ఇటీవల జిల్లాలో 20 మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేసి 12 ఆయుధాలను జప్తు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 282 మంది మావోయిస్టు దళ సభ్యులు జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందినట్లు ఎస్పీ వివరించారు.




# ఓట్లు మావి... సీట్లు మీవా

- పెద్దపల్లి గడ్డపై బీసీల జెండా ఎగురవేస్తాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వెల్లడి.

**పెద్దపల్లి,మే 30(ప్రజాక్షేత్రం):** బీసీలకు విద్య,ఉద్యోగ, వ్యాపార,రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటా ను కల్పించాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ మేలు కోలుపు రథ యాత్ర శుక్రవారం పెద్దపల్లి మండల కేంద్రంలో జరిగింది. మండల కేంద్రంలో అయ్యప్ప గుడి నుంచి ర్యాలీ నిర్వహించారు.పూలే విగ్రహానికి పూలమాల వేసి, జెండా చౌరస్తాలో మాట్లాడారు.ఈ యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా, ఉద్యోగ,వ్యాపార,రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా కల్పించాలని నినదించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా సంఘాలు,కుల సంఘాల నాయకులు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ,ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార,రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని,జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది.కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు.రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికల భాస్కర్, జాగృతి యువత జిల్లా అధ్యక్షులు బొల్లం భూమేష్ మాట్లాడుతూ పల్లె పల్లెలో బీసీల జెండా ఎగురవేసి బీసీల రాజ్యాన్ని సాధిస్తామని అన్నారు, ఓట్లు మావి సీట్లు మీవా ఇకపై చెల్లదని పెద్దపల్లి గడ్డపై బీసీల జెండా ఎగురవేస్తామని అన్నారు.బీసీలను అన్ని రంగాలలో మోస పరుస్తున్నారని ఇకపై చెల్లదని అన్నారు, బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికల భాస్కర్, వ్యాసభట్టు మధుసూదన్ రాజు, జినుకల లక్ష్మన్ రావు, గజవేల్లి మనోహర్, నాయకులు బండ నిఖిల్, జక్కని శ్రీకాంత్, నార్ల గోపాల్ యాదవ్, శ్రవణ్, సాతాడి అనిల్, బోల్లాబత్తుల భూమయ్య, స్థానిక కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నవనాతపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా సంజీవ్ పార్థ్యం,వైస్ ప్రెసిడెంట్ గంధం చిరంజీవి ఎన్నిక
- జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ

**ఆర్మూర్,మే 30(ప్రజాక్షేత్రం):** ఆర్మూర్ పట్టణంలో గల ప్రెస్ క్లబ్ భవనంలో శుక్రవారం నిర్వహించిన నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారులు సుంకరి గంగా మోహన్,యమ్మాజీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అధ్యక్షుడు బరిలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేయగా భారీ మెజారిటీతో సంజీవ్ పార్థం గెలుపొందడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా గంధం చిరంజీవి గెలుపొందారు.ప్రధాన కార్యదర్శిగా తమ్మి వినోద్, సంయుక్త కార్యదర్శిగా ముఖేష్,కోశాధికారిగా లిక్కీ శ్రావణ్ కుమార్,ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు.ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలకు 100% ఓటింగ్ జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సంజీవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ రెడ్డి తో కలిసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.తన గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్క క్లబ్ సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు.గెలుపోటములు పక్కన పెట్టి ప్రెస్ క్లబ్ సంఘటితానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉపాఅధ్యక్షులు గంధం చిరంజీవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను వైస్ ప్రెసిడెంట్గా ఎన్నుకున్న నా తోటి మిత్రులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.వైస్ ప్రెసిడెంట్ గా క్లబ్ కు సమన్యాయం చేస్తానని పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ అభ్యున్నతికి నూతన కార్యవర్గం నిబద్ధతతో కృషి చేస్తామని తెలిపారు.నూతనంగా గెలుపొందిన కార్యవర్గ సభ్యులకు పలువురు పాత్రికేయులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్రే లక్ష్యం.



**చిత్తూరు జిల్లా,మే 31 (ప్రజాక్షేత్రం):** యోగా రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి ఆరోగ్య,ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆంక్షలకు అనుగుణంగా మే 21న ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన యోగాంధ్ర కార్యక్రమం జిల్లాలో ముందుకెళుతుంది.జిల్లా వ్యాప్తంగా ఇందుకు సంబంధించిన కార్యక్రమాలు జరుగుతున్నాయి.ప్రణాళిక ప్రకారం జిల్లాలో దాదాపు 8 లక్షల మందికి యోగాను చేరువ చేసేందుకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 4.18 లక్షల మంది తమపేర్లు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఇప్పటికే యోగాభ్యాసకులకు శిక్షణ అందించేందుకు 6.226 మంది శిక్షకులు నమోదైయున్నారన్నారు. మండల స్థాయిలో గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో కనీసం 50 మందికి యోగాను చేరువచేసేందుకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టబడుతుంది. ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణ లక్ష్యంగా అంతర్జాతీయ యోగాదినోత్సవం జూన్ 21 వరకు జిల్లాలోని ప్రతి గ్రామ, పట్టణాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.అదే విధంగా జిల్లాస్థాయి వరకు యోగా సంబంధిత వివిధ స్థాయిల్లో వివిధ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. జిల్లాస్థాయిలో ఉత్తమంగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందన్నారు.

# కవిత చెల్లని రూపాయి

- మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి..
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనం?
- కుండబద్దలు కొట్టిన రఘునందన్!

**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):**



బీఆర్ఎస్, కవిత వ్యవహారం శైలిపై ఆయన దుమ్మెత్తిపోశారు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు. అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ కోలుకునే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం ప్రజలకు బీజేపీ దగ్గరవుతోందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని పార్టీ ఆఫీసులోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

జనం గుండె చప్పుడు బీజేపీ అని, అయినా మా పార్టీపై బురద జల్లాలని చూస్తున్నారని అన్నారు. పెయిడ్ ఆర్టికల్స్‌తో మాపై బురద జల్లుతున్నారని చెప్పుకొచ్చారు. వ్యక్తిత్వహననానికి పాల్పడుతున్నారని కవిత కూడా చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెయిడ్ బ్యాచ్‌పై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో ఉండి ఐపీలు చిక్కకుండా పిచ్చి రాతలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణలో టీఆర్ఎస్ లేదని ఒక్కమాటలో తేల్చేశారాయన. కేసీఆర్, బీఆర్ఎస్, కవిత చెల్లని రూపాయిగా ఆయన వర్ణించారు. ఆ పార్టీని ప్రజలు మ్మే పరిస్థితిలో లేరన్నారు. 30 యూట్యూబ్ ఛానెళ్లకు జీతం బాగా గొప్పగా బ్రాండింగ్ చేసుకునే పనిలో కేటీఆర్ పడ్డారన్నారు. తప్పుడు కథనాలు రాసేవారిని శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపిస్తామని వారికి తెలుసన్నారు.

గడిచిన పదేళ్లలో అమరవీరులకు ఏమీ జరగలేదన్నారు బీజేపీ ఎంపీ. వాళ్ల కుటుంబాలను పట్టించుకోలేదన్నారు. మీ ఆస్తులను మాత్రమే పెంచుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు జనం వీఆర్ఎస్ ఇచ్చారని తనదైన శైలిలో చెప్పుకొచ్చారు.

2019 ఎంపీ ఎన్నికల్లో కవిత ఓడిపోయారని అన్నారు. అక్కడ కవితకు ఏమీ లేదన్నారు. నిత్యం మీడియాలో ఉండేందుకు బీఆర్ఎస్ నేతలు తహతహలాడుతున్నారని, ముఖ్యంగా కేటీఆర్, కవిత ఉండాలని ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. అమరుల కుటుంబాన్ని పరామర్శించారా? అంటూ కవితను సూటిగా ప్రశ్నించారు.

తప్పించుకోవడానికే ఊరికే చిట్‌చాట్ అంటున్నారా? మీ పంచాయితీని మీరు మీరు తేల్చుకోవాలని కానీ అనవసరంగా బీజేపీని వివాదాల్లోకి లాగొద్దన్నారు. 2004లో కాంగ్రెస్‌తో ఆ పార్టీ పొత్తు పెట్టుకుని కేంద్రం, రాష్ట్రంలో రెండుచోట్లా మంత్రులుగా ఉన్నది వారేనని అన్నారు. 2009లో టీడీపీతో పొత్తు పెట్టుకున్నారన్నారు.

2014లో కాంగ్రెస్‌లో పార్టీని విలీనం చేస్తామని ఏం చేశారని ప్రశ్నించారు. ఫ్యామిలీ మొత్తం సోనియాగాంధీతో ఫోటోలు దిగలేదా? ప్రస్తుతం బీజేపీ ఒంటరిగా ఎదుగుతోందన్నారు. మీతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఎవరికీ ఉండదన్నారు. 2019లో బీజేపీ నాలుగు ఎంపీలు గెలుచుకుందని, 2024 ఎన్నికల్లో 8 సీట్లను గెలుచుకుందన్నారు.

ఇలాంటి వ్యవహారాలు చిట్ చాట్‌లో కవిత చెప్పడం ఎందుకు? డైరెక్ట్‌గా మీడియా సమావేశం పెట్టి వెల్లడిస్తే సరిపోతుందన్నారు. తప్పించుకునేందుకు ఇదొక మార్గమా? బీఆర్ఎస్ విలీనం గురించి బీజేపీ ఎన్నడూ చర్చలు జరపలేదన్నారు. సీట్లు, ఆస్తుల పంచాయితీ ఉంటే మీరు మీరు తేల్చుకోవాలన్నారు. మీ విషయాల్లోకి మా పార్టీని లాగవద్దని అన్నారు.

బీసీ వ్యక్తి అయిన ఈటెల పార్టీ నుంచి తొలగించలేదా? హరీష్‌రావు బీజేపీ కోవర్టు అన్నది కవిత అభిప్రాయం అయితే, ఆయన్ని పార్టీ నుంచి ఎందుకు తొలగించలేదని అన్నారు. మీ విలీనాలన్నీ అందరికీ తెలుసని, రాబోయే రోజుల్లో బీజేపీతో విలీనం ఉండదని తెగేసి చెప్పేశారు.

## జిల్లా విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా విద్యాధికారి కనుసైగల్లో అనుమతులు లేని పాఠశాలలో ఎన్నో
- తిగుళ్ళ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి



**చౌటుప్పల్,మే 30(ప్రజాక్షేత్రం):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో అనుమతులు లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య,అంబిటాస్,నారాయణ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు నెల రోజుల క్రితం జిల్లా విద్యాధికారికి అనుమతులు లేని పాఠశాలలపై ఫిర్యాదు చేయగా వారు స్పందించి ఈ పాఠశాలలకు ఎలాంటి అనుమతులు లేవు ఈ పాఠశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు. కానీ ఈ చౌటుప్పల్ మండలం తో పాటు జిల్లాలో అనుమతులు లేకుండా వచ్చిన అన్ని పాఠశాలలో జిల్లా విద్యాధికారి కనుసైగల్లో నడుస్తున్న పరుస్తుందన్నారు బాధ్యతగా ప్రభుత్వ విద్య అందరికీ అందే విధంగా వివరించాల్సిన బాధ్యులే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు మారడం సరైనది కాదన్నారు వెంటనే జిల్లా విద్యాధికారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు.ఈ పోటీ ప్రపంచంలో కాలనీలో ఒక బాబు ప్రవేట్ పాఠశాలలో చేరితే మా బాబును ప్రవేట్ పాఠశాలలో చేర్చాలని రంగుల లోకంలో తల్లిదండ్రులు మునిగి వారి రక్తం ధారపోసైన సరే వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని చెప్పి ప్రైవేటు పాఠశాలలకు కష్టాలు ఎదురైనా పంపుతున్న పరుస్తున్నది మార్కెట్లో కొత్త పేరుతో కొత్త కొత్త పాఠశాలలు తీసుకొచ్చి ఇష్టానుసారమైన ఫీజులు నిర్ణయిస్తా ఉన్నారు. ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు. అన్ని పాఠశాలలకు ఒకే ఫీజు ఉండే విధంగా పాఠశాల ఎదుట ఫీజు బోర్డు పట్టిక ఏర్పాటు చేయాలి అన్నారు. అదేవిధంగా అకాడమిక్ ప్రారంభంలో అన్ని పాఠశాలల్లో స్టేషనరీ వ్యాపారం అరికట్టాలన్నారు.ఈ అనుమతులు లేని పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐగా చౌటుప్పల్ మండల కమిటీగా జిల్లా వ్యాప్తంగా అందరు విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు మృతి



**వలిగొండ,మే 30(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం పరిధిలోని వెలువర్తి గ్రామంలో కల్లుగీత కార్మికుడు కొమ్మ గాని వెంకటేశం తండ్రి సత్తయ్య, వయస్సు 43 ఇతను రోజువారి వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కడంతో కాలుజారి కింద పడడంతో ఇతనికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి 108 లో తీసుకెళ్లడం జరిగింది మార్గ మధ్యంలోనే ఇతను మృతి చెందాడు, ఇతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు, వీరికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, వలిగొండ మండల కల్లుగీత కార్మిక సంఘం కార్యదర్శి గాజుల ఆంజనేయులు, మండల నాయకులు పలుసం స్వామి,గ్రామ సొసైటీ అధ్యక్షులు పరకాల ముత్యాలు,పరకాల వెంకటేశం,మల్లేశం,శ్రీశైలం, కోరారు,




## నవనాథపురం ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గా గంధం చిరంజీవి ఎన్నిక

**నిజామాబాద్,మే 30(ప్రజాక్షేత్రం):** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ నందు శుక్రవారం ఎలక్షన్ అధికారుల మధ్య నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఎన్నికలు సమర్థంగా జరిగాయి. ఇందులో నూతన కార్యవర్గాన్ని ఎలక్షన్స్ ద్వారా నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులు ఎన్నుకున్నారు.నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పార్థ్యం సంజీవ్,ఉపాధ్యక్షులుగా గంధం చిరంజీవి,ప్రధాన కార్యదర్శిగా తమ్మి వినోద్,సంయుక్త కార్యదర్శిగా ముఖేష్,క్యాషియర్ గా లిక్కి శ్రావణ్ కుమార్ లు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ క్లబ్ నందు గెలుపు ఓటములు సహజమని సభ్యులందరూ ఓ కుటుంబ సభ్యులుగా కలిసికట్టుగా పని చేద్దామని పేర్కొన్నారు.అలాగే ప్రెస్ క్లబ్ అభివృద్ధి కొరకు నేను సహకృషి చేస్తానని సభ్యులకు ప్లాట్లు వచ్చే విధంగా తోడు పడతానని అన్నారు.అధ్యక్షులు గంధం చిరంజీవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను వైస్ ప్రెసిడెంట్గా ఎన్నుకున్న నా తోటి మిత్రులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.వైస్ ప్రెసిడెంట్ గా క్లబ్ కు సమన్యాయం చేస్తానని పేర్కొన్నారు.

## సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**చౌటుప్పల్,మే 30(ప్రజాక్షేత్రం):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతం కోసం గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య అన్నారు. నేడు చౌటుప్పల్ సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలే అజెండగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని దున్నేవాడికే భూమి కావాలని శ్రమ దోపిడికి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ అన్నారు.అదే స్ఫూర్తితో స్థానిక సమస్యలపై సాగు త్రాగునీరు కొరకు పోరాటాలు నిర్వహించడంలో సిపిఐ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఎస్ ఏ రెహమాన్,దాసరి అంజయ్య, బద్దుల సుధాకర్,టంగుటూరి రాము లు,నీళ్ల బిక్షపతి, రోషణగారి అంజయ్య,కాకి పాండు,కౌసల్య,దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా ప్రచార రథంతో ఊరేగింపు

**ప్రత్తిపాడు,మే 30(ప్రజాక్షేత్రం);** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా గ్రామ పురవీధుల్లో సత్యసాయి భక్తుల ఆధ్వర్యంలో ప్రచార రథంతో ఊరేగింపు నిర్వహించారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రచార రథం తుని నుడి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు ధర్మవరం మీదుగా ప్రత్తిపాడు చేరుకుంది. డోలు సన్నాయి నడుమ సత్య సాయి భక్తుల భజనలతో ఈ యాత్రను కొనసాగించారు.ఈ సందర్భగా వారు మట్లాడుతూ సత్యసాయి శత జయంతి సందర్భంగా సత్య సాయి ప్రేమ ప్రవాహిని కాకినాడ జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజుల నిర్వహించడం జరుగుతుందని ,లవ్ అండ్ సర్వ్ ఆల్ అనే నినాదంతో స్వామి వారి ప్రేమతత్వాన్ని అందరికీ తెలియపరుస్తూ గ్రామాల్లో ఈ యాత్ర చేపట్టటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.





## సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- భూ భారతి ద్వారా రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం
- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీలో ప్రభుత్వ సలాహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి,మే 30 (ప్రజాక్షేత్రం):**కామారెడ్డి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయము లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజక వర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. దాదాపు రూ.18 లక్షల లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాలలోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు.అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతోకొంత ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామన్నారు.రుణమాఫీ చేసి చూపించామని రైతు భరోసా అందిస్తున్నామన్నారు.మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.రాజీవ్ యువ వికాసం పథకము ద్వారా నిరుద్యోగ యువతి యువకులు ఉపాధి పొందచ్చన్నారు. భూభారతి ద్వారా రైతుల సమస్యలు శాశ్వతంగా తొలిగిపోతాయని అన్నారు. ఈ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలి

- నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకే డబ్బులు
- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- అధికారులకు పలు సూచనలు

కామారెడ్డి,మే 30 (ప్రజాక్షేత్రం):శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఫార్మీన్ బేగం ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి మార్క్ అవుట్ ఇచ్చి కొబ్బరికాయ కొట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకోవాలని,ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని కానీ రవాణా,లేబర్ ఖర్చులు లబ్ధిదారులు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. బేస్మెంట్ వరకు నిర్మించుకున్న వారికి లక్ష రూపాయలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.దశల వారీగా నిర్మాణాలను బట్టి, పూర్తయిన ఇండ్లకు మొత్తం 5 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి విజయ్ పాల్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి మురళీ,ఎంపీడీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న శానిటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. వర్షకాలం ప్రారంభానికి ముందే మురికి కాలువల లోని చెత్తను తొలగించాలని,వర్షం నీటికి చెత్త అడ్డుగా ఉండకుండా సరిచేయాలని తెలిపారు. ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళీ,ఎంపీడీఓ నరేష్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.




## జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 16 వినతులు

**జీవీఎంసీ ఛీప్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు**

**విశాఖపట్నం, మే30(ప్రజాక్షేత్రం):**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 16 వినతులు వచ్చాయని జీవీఎంసీ ఛీప్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు.శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు,డీసీపీలు,ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛీప్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న PGRS కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఛీప్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 16 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 01, 4వ జోన్ కు 02, 5వ జోన్ కు 09, 7వ జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ ఏర్పాటు

- రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న
- రాష్ట్ర చైర్మన్ గా అన్వోజు వెంకటేష్
- వర్కింగ్ ప్రెసిడెంట్ గా నకరికంటి కిరణ్







**కుత్బుల్లాపూర్,మే 30 (ప్రజాక్షేత్రం):**తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ఆడి పాడి తెలంగాణ రావడంలో కీలక పాత్ర వహించింది కళాకారులే అని చైర్మన్ గా ఎన్నికైన అనూవోజు వెంకటేష్ అన్నారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ప్రజా ఉద్యమకారుడు, ఉస్మానియా ఉద్యమ ధీరుడు దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ లో కళాకారులకు పెద్దపీట వేస్తానని ప్రగల్బాలు పలికిన టిఆర్ఎస్ ప్రభుత్వం 500 మందికి ఉద్యోగాలు కల్పించి మిగతా అసలైన కళాకారులకు అన్యాయం చేసిందని,పది సంవత్సరాలుగా ఏండనకా,వాననక ఉద్యమాలు కొనసాగిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వహించిందని, కనీసం ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించి వారి జీవితానికి భరోసా కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వర్కింగ్ ప్రెసిడెంట్ నకరెకంటి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మాట నిలుపుకోవాలని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు.ఈ సందర్భంగా కమిటీని ప్రకటించారు, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం.

రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న, ఉద్యమ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్గా అనువోజు వెంకన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నకరికంటి కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ ప్రతాప్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జువ్వాజి ప్రవీణ్, మట్టెడ కవిత, సహాయ కార్యదర్శిగా పేరాల యాదగిరి, పాలాటి రాజు, కోంద్ర కుమార్,ప్రచార కమిటీ కార్యదర్శిలుగా నకిరేకంటి చిరంజీవి, బానోతు నర్మదా, ఎండి హైమద్, గణేష్, సోషల్ మీడియా ఇన్చార్జిలు కొండకూరి రాజు, పాట రాజశ్రీ, పల్లికొండ దత్తు కోల వెంకట్, సన్నీ సందీప్,సంయుక్త కార్యదర్శిలుగా గుడాల సత్యనారాయణ, పందిరి సైదులు, సిద్ధిపేట శ్రీనివాస్ యాదవ్,సాంస్కృతిక కార్యదర్శిలుగా మోతె రమేష్, గంగాధర్ నాయక్,పాట మహేష్, దబిడ పుష్పలత, కొంకటి రాజేశ్వరి, పరకాల రామా, కోశాధికారులుగా ఎండి సలీం, మహంకాళి శారద, కార్యవర్గ సభ్యులుగా కలవేని కృష్ణవేణి, రానింగు సరస్వతి, అమ్రాస్ చిట్టిబాబు, డోంగ్రి సంతోష్,గణేష్, పిట్టల ఉమాపతి, శ్రీనివాస్ యాదవ్, తదితరులను ఎన్నుకొన్నారు.

## మా ఊర్లకు బస్సులు వేయండి డిపో మేనేజర్ కు గ్రామస్తుల వినతి

**మద్దెల మంజుల,నాగరాజు**

**వలిగొండ,మే 30(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని కే ర్చిపల్లి, గ్రామం బి ఆర్ ఎస్ మండల మహిళ నాయకురాలు,మద్దెల మంజుల నాగరాజు .. తమ గ్రామ ప్రజలతో కలిసి, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ గారికి మా గ్రామానికి సంవత్సరం క్రితం వరకు ఉదయము మరియు సాయంత్రం వేళలో బస్సు సౌకర్యం ఉండేది.గత సంవత్సర కాలం నుండి మా ఊరికి బస్సు సౌకర్యం లేకపోవడంతో మా గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా స్కూల్ కి వెళ్లాల్సిన బడి పిల్లలు,వృద్ధులు,మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో,మహిళలు ఫ్రీ బస్ సౌకర్యం అనుభవిస్తున్నారు. కానీ మా ఊరి గ్రామ మహిళల కి బస్సు సౌకర్యం లేకపోవడం దురదృష్టకరం అని అన్నారు.. మా గ్రామానికి ప్రజా రవాణా లేకపోవడం వల్ల మహిళలు,వృద్ధులు,పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని డిపో మేనేజర్ గారికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బి జంగేయా,నర్సిమ్మ,చిన్నం అంజమ్మ,కే.అలివేల,లక్ష్మమ్మ, చంద్రకళ,గ్రామ యువ నాయకులు మద్దెల నిఖిల్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసులపై మోడీ ప్రభుత్వం నియంతృత్వ దాడులను ఆపాలి

- కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను చంపే పద్ధతి దారుణం
- మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతియుత వాతావరణం నెలకొల్పాలి
- ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్....
- ఎంసిపిఐ యు ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా నిరసన

**నర్సంపేట,మే30(ప్రజాక్షేత్రం):**మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే ఆదివాసి మావోయిస్టులపై ఏకపక్ష దాడులను ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజాస్వామ్యంపై ఎంత మాత్రం గౌరవమున్న తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎంసిపిఐ యు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలోని అంగడి సెంటర్ లో గల ఓంకార్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలను ప్రజల ప్రాణాలను రక్షించాల్సింది పోయి నియంతృత్వ విధానాలతో పాలన కొనసాగిస్తూ కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను ఏరి వేస్తామని ఏకపక్ష దాడులకు పాల్పడుతూ ఆదివాసి గిరిజనులపై కాల్పులు జరుపుతూ వందలాది మంది ప్రాణాలను బలికొంటున్నారని ఇది అత్యంత దుర్మార్గమన్నారు ఒకవైపు మావోయిస్టులు శాంతియుత చర్చలకు సిద్ధమని బహిరంగంగా ప్రకటించిన ఎంత మాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా ఆదివాసిగూడల పై కాల్పులకు పూనుకోవడం సమంజసం కాదన్నారు మావోయిస్టులను అత్యంత పాశవీకంగా చంపివేసి కనీసం శవాలను సైతం కుటుంబ సభ్యులు ఇవ్వకుండా మనోవేదన గురి చేయడం మోడీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు.శత్రుదేశమైన పాకిస్తాన్ తో చర్చలకు సిద్ధమని ప్రకటించిన మోడీ మనదేశ పౌరులు తమకు నచ్చిన విధానంతో పోరాడుతుంటే వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో మార్చుకోవాల్సింది పోయి అందుకు విరుద్ధంగా అధికారం ఉందనే అహంతో మానవత్వాన్ని మంట కలపడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి కాల్పులను ఏకపక్ష దాడులను విరమించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని లేకపోతే మోడీ పాలనకు వ్యతిరేకంగా వామపక్ష సామాజిక శక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్,యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంభ బాబురావు,సీనియర్ నాయకులు,నాగెల్లి కొంరయ్య,జిల్లా డివిజన్ నాయకులు సింగతి మల్లికార్జున్,కేశెట్టి సదానందం,కలకోట్ల యాదగిర, పెద్దారపు రమేష్,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




## జూన్ రెండో తారీకు వస్తుందని వేయికళ్లతో ఉద్యమకారుల ఎదురుచూపు

**షేక్ జావిద్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు.**



**నర్సంపేట,మే 30(ప్రజాక్షేత్రం):**తెలంగాణ ఉద్యమకారులను టిఆర్ఎస్ ప్రభుత్వం లో నిర్లక్ష్యం చేసింది ఉద్యమ పార్టీగ అవతారమెత్తి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత రెండు సార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని వారి పార్టీలో పని చేసిన ఉద్యమకారులకు చట్టసభల అవకాశం కల్పించి మరియు ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు నేరుగా ఆర్థిక సాయం అందించింది కానీ సంబండ వర్గాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు జేఏసీగా ఏర్పడి కోదండరాం గారి నాయకత్వంలో తెలంగాణ సాధించుకుంటే కోదండరాం గారితో పని చేసినటువంటి ఉద్యమకారులను గత ప్రభుత్వం గుర్తించలేదు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మిత్ర పక్షపాత్రలో ఉంది కాబట్టి అప్పటి కోదండరాం సార్ గారితో పని చేసినటువంటి ఉద్యమకారులను రాబోయే స్థానిక సంస్థల్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కౌన్సిలర్లు సొసైటీ డైరెక్టర్ చైర్మన్లు జిల్లా చైర్మన్ మొదలగు చట్టసభలో ఉద్యమకారులను అవకాశం కల్పిస్తూ వారికి ఐదు లక్షల వరకు నేరుగా ఆర్థిక సాయం అందిస్తూ ఇంటి స్థలాలు నిరుద్యోగ భృతి ఉద్యోగ అవకాశాలు ఉద్యమకారులకు ప్రత్యేక రాయతీల గుర్తింపు కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తూ ఉద్యమకారుల గుర్తిస్తుందని ఆదరిస్తుందని ఆశిస్తున్నాను.



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జగన్ మోహన్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేసిన జేఏసీ

**సంగిశెట్టి క్రిస్టఫర్**

**వలిగొండ,మే 30(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఏవో జగన్ మోహన్ ప్రసాద్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తారీఖు నాడు ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు.జార్ఖండ్ రాష్ట్రంలో ఇచ్చినట్లుగానే మన రాష్ట్రంలో 250 గజాల ఇంటి స్థలంతో పాటు ప్రతినెల 30 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బాకారం లావణ్య, భువనగిరి మండల అధ్యక్షులు కొండాపురం శ్రీనివాస్,వలిగొండ మండల అధ్యక్షులు గాజుల యాదగిరి. సీనియర్ నాయకురాలు రత్నపురం పద్మక్క,జిల్లా ప్రధాన కార్యదర్శి గంధ మల్ల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి పొట్ట. కిరణ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి సీనియర్ నాయకులు కొత్త రామచంద్రర తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 1 నుండి రేషన్ దుకాణాల వద్దే బియ్యం తీసుకోవాలి..

- దివ్యాంగులు,వృద్ధులకు ఇంటివద్దకే బియ్యం
- బాపట్ల తహసీల్దార్ సలీమా

**బాపట్ల జిల్లా, మే30(ప్రజాక్షేత్రం):**

బాపట్ల మండలంలోని రేషన్ కార్డుదారులు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల వద్ద సరుకులు తీసుకోవాలని శుక్రవారం తహసీల్దార్ సలీమా తెలిపారు. డీలర్లు రేషన్ కోసం వచ్చే కార్డుదారులను క్యూలో నుంచో పెట్టవద్దని సూచించారు.సరుకులు ఇచ్చిన అనంతరం రసీదులు వెంటనే ఇవ్వాలని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు డీలర్లు ఇంటి వద్దకే వచ్చి సరుకులు ఇస్తారని చెప్పారు.ఇకపై ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయి.ఎవరైనా వారం రోజుల లోపల,అంటే 1వ తేదీ నుంచి 15వ తేదీ మధ్య ఎప్పుడైనా వెళ్లి రేషన్ తీసుకోవచ్చు అని తహసీల్దార్ సలీమా తెలిపారు.





# చీమలాపల్లి సర్వే నెంబరు 50లో భూకబ్జాలపై చర్యలేవి!

- షెడ్లు వేసి 20 లక్షల చొప్పున అమ్మేస్తున్నా పట్టించుకోని అధికారులు.
- పత్రిక విలేకరి ముసుగులో దందాలు...

**పెందుర్తి,మే 30(ప్రజాక్షేత్రం):** పెందుర్తి రెవెన్యూ అధికారుల పక్షపాత ధోరణి నిర్లక్ష్య వ్యవహార శైలి తీవ్ర విమర్శలకు తావిస్తోంది. నిరుపేదలు నీడ కోసం చిన్నపాటి గుడిసెలు వేసుకుంటే ఆగమేఘాల మీద కూల్చేసే రెవెన్యూ అధికారులు,ప్రభుత్వ భూములను విచ్చలవిడిగా కబ్జా చేసి,షెడ్లు వేసి లక్షలాది రూపాయలకు విక్రయిస్తున్న బదా బాబులు జోలికి వెళ్లకపోవడంపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. జీవీఎంసీ 95 వార్డు చీమలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 50 లో తమ సొంత జాగీర్ లా షెడ్డు వేసి 20 లక్షలు చొప్పున అమ్మకాలు చేసినట్లు సమాచారం.ఆ కబ్జాపర్వంపై ఆ ప్రాంత ప్రజలు అనేకమార్లు జిల్లా మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేశారు.అలాగే మీడియాలోనూ పెద్ద ఎత్తున వార్తలు ప్రచురితమయ్యాయి. ఇంత జరుగుతున్నా అటువైపు పెందుర్తి రెవిన్యూ అధికారులు కన్నెత్తి కూడా చూడలేదు.గతంలో అక్కడ ఆక్రమణలు తొలగించాలంటూ ఆర్డీవో కూడా ఆదేశాలు జారీ చేసిన పెందుర్తి రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోయారు ఎందుకు ఈ పక్షపాతం కాసులు కక్కుర్తా రాజకీయ నాయకుల ఒత్తిడా అనేది తెలియాల్సి ఉంది అయితే మీడియా ముసుగులో కొందరు వ్యక్తులు చీమలాపల్లిలో ప్రభుత్వ భూములను కబ్జా చేసి షెడ్డు వేసి లక్షలాది రూపాయలకు విక్రయాలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇదంతా స్థానిక సచివాలయ రెవెన్యూ సిబ్బందికి తెలిసే జరుగుతోందని,ఆ కబ్జాకాండలో వారికి కూడా వాటా ఉందని పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని ప్రభుత్వ భూములు కబ్జాను చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా మండల జిల్లా రెవెన్యూ యంత్రాంగం స్పందించి చీమలపల్లి ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని పెందుర్తి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



# మత్స్యకారుల జాతరోత్సవానికి వాసుపల్లి రూ.20,000 విరాళం

- సంక్షేమ పథకాలపై కోత విధింపు సరికాదు..
- అర్హులందరికీ మత్స్యకార భరోసా అందించాలి...
- వాసుపల్లికి ఆహ్వాన పత్రిక అందజేసిన మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం

**విశాఖపట్నం, మే 30(ప్రజాక్షేత్రం):** ఉత్తరాంధ్ర మత్స్యకారుల జాతరోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.20,000 విరాళం అందజేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ చింతపల్లి పోతురాజు (పులి), ఉపాధ్యక్షుడు కాసరపు వెంకటేశ్వరరావు (వాసు) వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిసి పండుగా ఆహ్వాన పత్రిక అందజేశారు.మత్స్యకారులంటే ప్రత్యేక మమకారం చూపించే వాసుపల్లి గణేష్ కుమార్ ఎప్పటిలానే సొంత నిధులతో 20వేల రూపాయలు నగదును వారికి అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన శనివారం 14వ తేదీ వరకు శ్రీ పోలమాంబ భూలోక మాత, కొత్తమాంబ అమ్మవార్ల వార్షిక త్రైవార్షిక మహోత్సవాలు ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తారన్నారు. తమ జాలరి కులం ఇక్కడి స్థానిక అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తూ ప్రత్యేక పూజలు చేస్తామన్నారు. గంగపుత్రులుగా సముద్రంలో వేటకు వెళుతూ ప్రాణాలు పణంగా పెట్టే జీవనం సాగించే తమ బతుకులు అన్ని గాలిలో దీపం అన్నారు. అటువంటి మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అందించే మత్స్యకార భరోసాలో కూడా 50% మంది అర్హులకు ఇవ్వకుండా మొండి చేయి చూపిందన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులకు అందించిన భరోసా కానీ, కాలిన బోట్లకు కోట్ల రూపాయల నష్టపరిహారం ఇచ్చి ఆదుకున్నారన్నారు. వందల కోట్లతో జెట్టి నిర్మాణాలు ఆధునీకరణకు అప్పటి వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. మత్స్యకారులంటే చిన్నచూపు చూసే చంద్రబాబు మత్స్య పారిశ్రామికల జీవితాలతో ఆట్లాడుకోవద్దని హెచ్చరించారు. వారి సమస్యలను డిమాండ్లను పరిష్కరించి, మత్స్యకార భరోసా అర్హులందరికీ అందజేయాలని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు,స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఉచితం కంటి వైద్య శిబిరం

**హజ్రత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానలో మ్యాక్స్ విజన్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు**

**ఇబ్రహీంపట్నం,మే 30(ప్రజాక్షేత్రం):** కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానలో శుక్రవారం నాడు ప్రముఖ కంటి వైద్య వైద్యశాల మాక్సీవిజన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో కంప్యూటర్ లో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.పలువురికి కంటిలో శుక్లాలు గుర్తించారు. మాక్స్ విజన్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ పథకం ఉన్న వారికి ఉచితంగా,లేనివారికి రాయితీతో శుక్లాలు ఆపరేషన్ నిర్వహిస్తామని వైద్యుడు తెలిపారు. కళ్ళజోళ్ళు అవసరమైన వారికి అమీరి ఆప్టికల్స్ వారు 50% రాయితీతో కళ్ళజోడు అందజేశారు. విజయవాడ ఏలూరు రోడ్లో గల తమ ఆప్టికల్స్ కు సంప్రదించిన వారికి అందుబాటు ధరలో 50% రాయితీతో కళ్ళజోడు అందిస్తామని ఆప్టికల్స్ అధినేత సైపుల్ల ఖాన్ తెలిపారు.పేదలకు ఉపయోగపడే విధంగా షాబుకారి ఆస్థానలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించేందుకు తమకు సహకారం అందించిన అల్తాఫ్ బాబాకు ధన్యవాదాలు తెలిపారు.200 మందికి పైగా ఈ వైద్య శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాక్సీవిజన్ కంటి వైద్య నిపుణులు అహ్మద్ పాషా,శంకర్,రాజేశ్వరి సందీపాము రవి,కరీముల్లా,సుభాని తదితరులు పాల్గొన్నారు.




# నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడడమే మా లక్ష్యం

**డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్**

**నర్సింహులపేట, మే 30(ప్రజాక్షేత్రం):** మండల కేంద్రంలో శుక్రవారం రైతు వేదికలో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఇందిరమ్మ ఇళ్లు హామీ పత్రాలు చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రానికి 419 ఇండ్లు మంజూరు కాగా 142 మొదటి విడత పత్రాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సమావేశాన్నీ ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు వడ్డీలేని రుణాలు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల కోసమే రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు పడుతుందని వారు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన ఇసుక పాలసీ తేనున్నట్లు వారి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు రానివారికి రెండో విడతలు మూడు నెలల్లో మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో కిన్నెర యాకయ్య, ఏవో వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్, మండల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్, బీసీ సెల్ వెంకన్న గౌడ్, గుండాల బిక్షం, కడుదుల రామకృష్ణ, శేరి రామకృష్ణ, ఉప్పలయ్య మల్లయ్య అశోక్ రెడ్డి, చల్ల మధుకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసరావు, అల్వాల శ్రీనివాస్, అనిల్ కుమార్ యాదవ్, దోమల యాదగిరి, దేవీలాల్, ముఖేష్, ఉపేందర్ గౌడ్, అనిల్, యాకయ్య, వెంకన్న, వీరన్న నాయక్, నీలం వెంకన్న, ప్రశాంత్, కొంపెల్లి యాకయ్య, మున్వర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# జోగి వివాహ రిసెప్షన్ లో జగన్

**నూతన వధూవరులు రాజీవ్ మేఘనలకు ఆశీర్వాదం**

**ఇబ్రహీంపట్నం,మే 30(ప్రజాక్షేత్రం):** వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం ఇబ్రహీంపట్నం విచ్చేశారు. మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్, మేఘన వివాహ రిసెప్షన్ ఫెర్రీ పవిత్ర సంగమం వద్ద జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో వైసీపీ నేతలు కార్యకర్తలు బాణసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఇబ్రహీంపట్నం నుండి ఫెర్రీ రోడ్డు లోని జోగి రమేష్ స్వగృహం వరకు భారీ ర్యాలీగా వెళ్ళేరు నూతన వధూవరులు రాజీవ్ మేఘనలకు పుష్పగుచ్ఛం అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదించారు.జగన్ రాకతో వైసీపీ శ్రేణులు అభిమానులు భారీగా తరలివచ్చారు.ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్డు జనంతో నిండిపోయింది.



# ఘనంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మ దిన వేడుకలు

**బెల్లంపల్లి మే 30(ప్రజాక్షేత్రం):** మంచిర్యాల జిల్లా కాసిపేట గని పై శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమ, ఐటీ శాఖ మంత్రి, జన హృదయ నేత దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మ దిన వేడుకలను ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు, అంతే కాకుండా సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆశా జ్యోతి, మనందరి ప్రియతమ నేత దుద్దిళ్ల శ్రీధర్ బాబు పుట్టిన రోజు వేడుకలు కాసిపేట వన్ ఇంక్లైన్ లో ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ ను ఎన్ టి యు సి సెంట్రల్ కమిటీ ఆర్గనైజర్ సెక్రెటరీ బన్నా లక్ష్మణ్ దాసు సోగాల కన్నయ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. జన్మదిన వేడుకల సందర్భంగా ఉద్దేశించి బన్న లక్ష్మన్ దాస్ మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ, శ్రామిక వర్గాల అనేక సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం లో పరిశ్రమ లు తేవడంలో విశేష కృషి చేస్తూ అందరికి ఆదర్శంగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ టి యు సి ముఖ్య నాయకులు ఫిట్టర్ రాజకుమార్, కనుకుంట్ల దినేష్,పిట్టల శివ,శ్రీకాంత్,రాజ్ కుమార, శ్రీమన్, ధరణి సాయి, రాజ్ కుమార్, రహమత్, శ్రీనివాస్,అనిల్,రాజేష్,అలీ,నరేందర్,సాయి,బొందాలు, మల్లేష్, సంతు తదితరులు పాల్గొన్నారు.



# నూతన తహసిల్దార్ ను కలిసిన ప్రజా సంఘాల నాయకులు




**నర్సింహుల పేట, మే 30(ప్రజాక్షేత్రం):** నర్సింహుల పేట నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రమేష్ బాబు ను శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందూరి సురేష్, మందుల యాకుబ్, డప్పు కాటి వెంకన్న, మంచాల శ్రీశైలం తదితరులు ఉన్నారు.




# అటవీ అధికారుల పై చర్య తీసుకోవాలి

**బెల్లంపల్లి ఆర్డిఓకు రైతుల విన్నపం**

**బెల్లంపల్లి మే 30(ప్రజాక్షేత్రం):** మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులపై అటవీశాఖ అధికారులు అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిన అధికారులపై చర్య తీసుకోవాలి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన రైతులతో కలిసి బెల్లంపల్లి ఆర్డీఓ కార్యాలయం ఇన్చార్జి డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత యాభై సంవత్సరాల నుండి రైతులు చామనపల్లి శివారులోనీ సర్వే నెంబర్ 65, 67 లో సాగు చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం నుండి అటవీశాఖ అధికారులు ఈ భూములు అటవీ శాఖ కు చెందినవని రైతులపై దాడులు చేస్తూ, అక్రమంగా కేసులు నమోదు చేసి రైతులను జైలుకు పంపించారని తెలిపారు. అటవీశాఖ అధికారుల పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులు రైతుల భూముల్లో రావద్దని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటికీ పోలీసులు అటవీశాఖ అధికారులపై కేసు నమోదు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవ రెడ్డి, రైతులు బానయ్యా, లింగయ్య, సతీష్ , రాజయ్య, పర్వతాలు బాధిత రైతులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

**నర్సింహుల పేట మే 30(ప్రజాక్షేత్రం):** దంతాలపల్లి మండలానికి చెందిన విద్యా మందిర్ చైర్మన్ కుదుముల శంభారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డి, సుప్రియ రెడ్డి వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రాము, సంపేట సురేష్ , లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ..

- భక్తులకు మహా అన్నప్రసాదం ఏర్పాటు...
- దశాబ్దాల కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేసిన గౌడ కులస్తులు..

**చిగురుమామిడి మే 30(ప్రజాక్షేత్రం):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం ఉదయం నుండి అర్చకులు శ్రీరామక శ్రీనివాస్ శర్మ, మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని పునప్రతిష్టించినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్ లు తెలిపారు. జూన్ 1న పోచమ్మ బోనాలు,జూన్ 2నజోగు తిరుగుట, 3న ఎల్లమ్మ బోనాలు, ఘట్టం తీయుట, 4న ఎల్లమ్మ తల్లి కళ్యాణంను శ్రీరామక శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి వారం రోజులపాటు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరను విజయవంతం చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని భక్తులను గౌడ సంఘ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి మల్లేశం గౌడ్, నారగోని శ్రీనివాస్, బుర్ర సదానందం, పైడిపల్లి కుమార్, పైడిపల్లి రాములు, కొమ్మరే లక్ష్మయ్య,జాగిరి కుమార్, పైడిపల్లి వెంకన్న,తోడేటి శ్రీనివాస్,పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, మార్క రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## భగీరథుడి పట్టుదల అందరిలో ఉండాలి

- గంగను దేవి నుంచి భూమికి దింపిన మహాతపస్వి భగీరథుడు
- ఏకశిలా భగీరథ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** గంగను దివి నుంచి భూమికి దింపిన మహా తపస్వి భగీరథుడని భగీరథుడి సహనం పట్టుదల ప్రతి ఒక్కరిలోనూ ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏకశిల భగీరథ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగీరథుడి పట్టుదల మనందరిలోన ఉండాలని మనం చేపట్టే పనులను పూర్తి చేసే వరకు వదిలిపెట్టకూడదని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించబోతుందని అందులో సగరులకు సైతం రాజకీయపరమైన అవకాశాలు రాబోతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వనపర్తి నియోజకవర్గంలో జిల్లా స్థాయి నామినేటెడ్ పదవికి మన సగర సోదరుడైన గోవర్ధన్ సాగర్ ను నియమించామని అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోని సగరులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గుర్తు చేశారు. సగరుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుందామని మీ సంఘంలోని ముఖ్యులు మాట్లాడుకునే సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వనపర్తి పట్టణంలోని సగరుల కోసం కళ్యాణ మండపాన్ని సంబంధించి నివేదికలు తయారు చేయాలని ఎమ్మెల్యే సంఘం నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, సగర సంగం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు వనపర్తి పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మంద కృష్ణ

- ఇటీవల పద్మశ్రీ పురస్కారం అందుకున్న మంద కృష్ణ
- ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు
- చంద్రబాబుతో మంద కృష్ణ మర్యాదపూర్వక భేటీ
- మంద కృష్ణను ప్రత్యేకంగా అభినందించిన చంద్రబాబు

**ఢిల్లీ మే 30(ప్రజాక్షేత్రం):** పద్మశ్రీ పురస్కార గ్రహీత, ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. వీరి భేటీ దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. ఇటీవల భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న మందకృష్ణ మాదిగను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక న్యాయం కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న కృషిని ప్రస్తావించారు. అనంతరం, ఇరువురు నేతలు ఎస్సీ వర్గీకరణ ఉద్యమ ప్రస్థానం గురించి చర్చించుకున్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ ఉద్యమంలోని కీలక ఘట్టాలను, ఎదురైన సవాళ్లను, గత అనుభవాలను వారు గుర్తు చేసుకున్నారు. వర్గీకరణ సాధన కోసం జరిగిన పోరాటాలు, ఆనాటి పరిస్థితులపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు.



## విజిలెన్స్‌కు చిక్కిన అవినీతి తిమింగలం..

**చీఫ్ ఇంజినీర్ ఇంట్లో భారీగా నోట్ల కట్టలు స్వాధీనం..**

**ఒడిశా మే 30(ప్రజాక్షేత్రం):** ఒడిశా లోని భువనేశ్వర్ లో ఓ భారీ అవినీతి తిమింగలం విజిలెన్స్‌కు చిక్కింది. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో చీఫ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న బైకుంత నాథ్ సారంగి నివాసాల్లో భారీ మొత్తంలో నోట్ల కట్టలు బయటపడ్డాయి. వాటిన చూసి షాకవడం అధికారుల వంతైంది. సారంగి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో అధికారులు సోదాలు చేపట్టారు. ఒడిశాలోని అంగుల్, భువనేశ్వర్, పూరిలోని పిపిలి సహా మొత్తం ఏడు ప్రాంతాల్లోని సారంగి నివాసాలు, కుటుంబ సభ్యులు, సన్నిహితుల ఇళ్లలో అధికారులు ఏకకాలంలో దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో నోట్ల కట్టలు బయటపడ్డాయి. దాదాపు రూ.2.1 కోట్ల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తాన్ని పది మంది అధికారులు లెక్కపెట్టారు. విజిలెన్స్ అధికారులు తన ఫ్లాట్ వద్దకు రాగానే సారంగి ఇంట్లోని నోట్ల కట్టలను కిటికీలోంచి బయటపడేసేందుకు ప్రయత్నించాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అంగుల్‌లోని అతని నివాసంలో జరిపిన సోదాల్లో రూ.1.1 కోట్లు, భువనేశ్వర్ ఫ్లాట్‌లో మరో రూ.కోటి దొరికాయి. నగదుతోపాటు పలు పత్రాలు, బంగారు ఆభరణాలను కూడా అధికారులు స్వాధీనం చేసుసకున్నట్లు తెలిసింది. ఎనిమిది మంది డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారులు, 12 మంది ఇన్స్పెక్టర్లు, ఆరుగురు అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్లు సహా 26 మంది పోలీసు అధికారుల బృందంతో పాటు ఇతర సహాయక సిబ్బంది ఈ సోదాల్లో పాల్గొన్నారు.





# ఇందుర్తిలో ఆకట్టుకున్న చిరుతల రామాయణం నాటక ప్రదర్శన

- మూడు రోజులపాటు కళాకారుల ఆట,పాట,మాట.
- సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కళాకారులు..
- కళాకారులకు సర్టిఫికెట్లు అందజేత...

**చిగురుమామిడి మే 30(ప్రజాక్షేత్రం):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శ్రీరామ బ్రహ్మంగారి భక్తమండలి కళాబృందం కళాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి చిరుతల రామాయణ పట్టాభిషేకం నాటకాన్ని ప్రదర్శించారు. మూడు రోజులపాటు ప్రదర్శించిన చిరుతల రామాయణం నాటక సన్నివేశం మండల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. మూడు రోజులపాటు జరిగిన చిరుతల రామాయణంలో సీతా స్వయంవరం, రావణ వృధ, శ్రీరాముల వారి పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీరాముడి వేషధారణలో పులి కిషన్, దశరథుడి వేషధారణలో గట్టు లచ్చయ్య, లక్ష్మణుడి వేషధారణలో జంగ కొమురయ్య, సీతా దేవి పాత్రలో పులి అంజలి, తదితరులు తమ వేషధారణతో ఆకట్టుకున్నారు. దశాబ్దాల కాలంగా కళను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ సందర్భంగా పలువురు హాజరై ప్రాచీన కళలను సంస్కృతి సంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు. రామాయణం మహాభారతం మానవ జీవనంలో భాగం అని ఇలాంటి కళలను చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇలాంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులకు రాష్ట్ర అధ్యక్షులు బొల్లె కొమురయ్య చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లె కొమరయ్య,మాజీ జెడ్పిటిసి అందే స్వామి, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, కళాకారులు గట్టు లచ్చయ్య, పులి కిషన్, చింతపూల కనకయ్య, జంగ కొమురయ్య,పులి అంజలి, చింతపుల ఈశ్వరయ్య, గుడికందుల రాములు, గట్టు భాస్కర్,గట్టు మొగిలి, చింతపూల రవీందర్ చింతపూల సాయిలు చింతపుల రమేష్, శంకర్, కుట్ల మొగిలి కుట్ల కొమరయ్య జంగ నరసయ్య, బుర్ర కుమారస్వామి, సంపత్, నరసయ్య తదితరులు వివిధ రకాల వేషధారణలో ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు.

## ట్రాక్టర్ బావిలో పడి ఒకరి మృతి.




**మల్లాపూర్ మే 30(ప్రజాక్షేత్రం):** మల్లాపూర్ మండల కేంద్రంలో ఈరోజు ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం భూమిని చదును చేస్తుండగా చదును చేస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న నూతిలోకి దూసుకెళ్లింది. ఇట్టి ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న మాట్ల చిన్న పెద్దులు వయసు 55 అక్కడికక్కడే మృతి చెందినాడు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు మల్లాపూర్ పోలీసులు తెలిపారు. ఇతని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## శంషాబాద్ లో అరుదైన శస్త్రచికిత్స..

**శంషాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):** ఇండియాలోనే ఇది అరుదైన ఆపరేషన్ అని ఛాతి సర్జన్ డాక్టర్ అరుణ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన కృష్ణ అనే యువకుడికి గత ఆరు నెలల క్రితం వ్యవసాయం చేస్తుండగా ట్రాక్టర్ ఛాతికి తగిలి గాయపడ్డాడు అది కాస్త క్యాన్సర్ గడ్డ గా మారి ఎంతో ఇబ్బంది పడుతున్నాడని ఎన్ని ఆస్పత్రులు తిరిగినా తక్కువ కాకపోవడంతో డాక్టర్ వంశీ సహాయంతో శంషాబాద్ లోని అర్కాన్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స తీసుకుని అమెరికా, సింగపూర్ రిటర్న్ చాతి సర్జన్ డాక్టర్ అరుణ్ సహకారంతో అర్కాన్ ఆసుపత్రిలో 8 గంటలుగా సర్జరీ లో కష్టపడి యువకుడు ఇబ్బంది పడుతున్న ఛాతిలోని క్యాన్సర్ గడ్డను తొలగించారు. ఈ సందర్భంగా చాతి సర్జన్ డాక్టర్ అరుణ్ మాట్లాడుతూ.. కృష్ణ అనే పేషెంట్ కు ఛాతిలో అరుదైన క్యాన్సర్ సోకిందని ఈ క్యాన్సర్ ను కాండ్రోస్ అరుకోమా అంటారు. ఈ ఆపరేషన్ ఇండియాలోనే అరుదైన ఆపరేషన్ అన్నారు. ఈ ఆపరేషన్ హైదరాబాద్ లోని ఇతర ఆస్పత్రులలో చేస్తే దాదాపు పది లక్షల పైగా ఖర్చు అవుతుందన్నారు. శంషాబాద్ లోని అర్కాన్ ఆస్పత్రిలో అన్ని వస్తువులు ఉండడంతో డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి మిగతా డాక్టర్ల సహకారంతో తక్కువ ఖర్చుతో యువకుడికి సర్జరీ చేసి ఛాతిలోని బోన్స్ ప్లాస్టిక్ సర్జరీ తో ఆపరేషన్ చేసి క్యాన్సర్ గడ్డను తొలగించి సర్జరీ సక్సెస్ చేయడం జరిగిందన్నారు. ఎనిమిది గంటలు కష్టపడి యువకుడికి ఛాతిలో ఉన్న క్యాన్సర్ గడ్డను పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఏడు రోజుల పాటు పేషెంట్ ను అబ్జర్వేషన్ లో ఉంచి పూర్తిగా నయమయ్యాకే ఈరోజు డిశ్చార్జ్ చేయడం జరిగిందన్నారు. ఇకముందు కూడా పేషెంట్ ఆరు నెలలకు ఒకసారి జనరల్ చెకప్ చేసుకోవాలని అన్నారు. ఈ సర్జరీకి సంబంధించి ఆల్ ఇండియా గ్రూప్ లో కూడా డిస్కస్ చేయడం జరిగిందని అందరూ అభినందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్కాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి, డాక్టర్లు వంశీ, ఖదీర్ ఖాన్, మధు వినయ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## టీజీ ఎడ్ సెట్ ప్రవేశ పరీక్షకు సర్వంసిద్ధం.. నిమిషం నిబంధన అమలు



**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):** బీఈడీ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్ష టీజీ ఎడ్ సెట్ శనివారం రెండు సెషన్ లలో జరగనున్నట్లు ఎడ్ సెట్ కన్వినర్ ప్రొ.బైరు వెంకట్రాం రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఆన్ లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ గా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే రెండవ సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 38, 758 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు. అందులో 7, 218 మంది అబ్బాయిలు కాగా, 31, 539 మంది అమ్మాయిలు ధరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 74 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు మొదటి సెషన్ కు 8 గంటలలోపు, రెండవ సెషన్ లో పరీక్ష రాసే అభ్యర్థులు మధ్యాహ్నం 12 గంటలలోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్ లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఏదేని గుర్తింపు కార్డును తమవెంట తెచ్చుకోవాలని సూచించారు.

## మానవతను చాటిన మంత్రి సీతక్క !



**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర మంత్రి సీతక్క తన మానవత్వాన్ని మరోసారి చాటుతూ, అత్యవసర పరిస్థితిలో ఉన్న ఒక వ్యక్తికి వెంటనే సహాయం చేశారు. పంజాగుట్ట ఫ్లైఓవర్ ఒక వాహనదారుడు ప్రయాణిస్తున్న సమయంలో అకస్మాత్తుగా మూర్ఛకు గురై కిందపడిపోయాడు. అదే సమయంలో అటుగా తన కాన్వాయ్‌లో వెళ్తున్న సీతక్క ఆ దృశ్యాన్ని గమనించారు. వెంటనే స్పందించిన ఆమె, తన వాహనాన్ని ఆపాలని చెప్పి వాహనం దిగి, ఆ వ్యక్తి వద్దకు చేరుకున్నారు. ఆ వ్యక్తి స్పృహలోకి రాకుండా ఉండడంతో, ఆయన చేతిలో తాళం చెవులు ఉంచి, తాను అక్కడే నిలిచి స్పృహలోకి వచ్చే వరకూ చూస్తూ ఉన్నారు. వెంటనే అతనికి వైద్య సహాయం అందించేందుకు సమీప ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. సాధారణంగా అధికారులు ఆదేశాలు ఇస్తే సరిపోతుంది, కానీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ, సీతక్క స్వయంగా బాధితుడికి సహాయం చేయడాన్ని చూసిన వారంతా ఆమెపై ప్రశంసలు కురిపించారు. ఆమె చేసే ఈ చర్య మానవతా విలువలకు అద్దం పడుతోంది.

## మత్తు మందిచ్చి యువతిపై లైంగిక దాడి..



**హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):** ఫేస్ బుక్ లో పరిచయమైన ఓ యువకుడు లంచ్ కి తన ఇంటికి వచ్చిన యువతికి మత్తుమందు ఇచ్చి లైంగిక దాడికి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్7 లో నివసించే మహేంద్ర వర్ధన్ అనే యువకుడికి ఫేస్బుక్ లో ఓ యువతితో పరిచయమైంది. తాను ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థినని మహేంద్ర ఆమెను పరిచయం చేసుకున్నాడు. 2023 ఆగస్టు 15న ఇద్దరూ కలిసి మహేంద్ర ఇంటికి లంచ్ కోసం వచ్చారు. ఆ సమయంలో ఆమెకు మత్తు మందు ఇవ్వడంతో నిద్రలోకి జారుకుంది. అదే సమయంలో యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. మెలకువ వచ్చిన తర్వాత బాధితురాలు జరిగిన విషయాన్ని గమనించి షాక్కు గురైంది. ఈ విషయంలో మహేంద్రవర్ధన్ కొంత కాలంగా ఆమెను బ్లాక్ మెయిల్ చేయసాగాడు. దీంతో ఆమె రూ.20 లక్షల వరకు చెల్లించుకుంది. ఫొటోలు బయటపెడతానని, బండారం అందరికీ తెలియజేస్తానని రోజురోజుకు నిందితుడి వేధింపులు పెరిగిపోవడంతో పాటు ఇటీవల రూ. కోటి ఇవ్వాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్ఐ అత్యుత్సాహం.. భార్య ముందే భర్తపై దాడి

**సరిచేయాల్సిన పోలీసులే తప్పదారి పడుతున్నారు.**

**సూర్యాపేట మే 30(ప్రజాక్షేత్రం):** తప్పుడు దారిలో వెళుతున్న వారిని సరిచేయాల్సిన పోలీసులే తప్పుదారి పడుతున్నారు. రోజుకో చోట పోలీసుల అత్యుత్సాహాలకు సంబంధించిన వార్తలు వెలుగుజూస్తున్నాయి. పైఅధికారులు యాక్షన్ తీసుకుంటున్నా.. ఈ తరహా ఘటనలు తగ్గడం లేదు. తాజాగా ఇలాంటి ఘటనే సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ అత్యుత్సాహం ప్రదర్శించారు. భార్యాభర్తల కేసులో భార్య ముందే భర్తపై చేయి చేసుకున్నారు. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన భర్త నాగార్జున.. పోలీస్ స్టేషన్‌లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దీంతో భయాందోళన చెందిన పోలీసులు విషయం బయటకి పొక్కకుండా సైలెంట్‌గా ఆస్పత్రికి తీసుకెళ్లి బాధితుడికి చికిత్స చేయిస్తున్నారు. బాధితుడు నాగార్జున స్వస్థలం పెన్ పహాడ్ మండలం దోసపహాడ్ గ్రామం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






## చిన్న కంజర్లలో ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన

- **మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇళ్ళ మంజూరు**
- **నియోజకవర్గం వ్యాప్తంగా3500 ఇండ్లు మంజూరు**

**పటాన్చెరు మే 30(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడి గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. చిన్న కంజర్ల గ్రామంలో 65 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, గ్రామీణ నీటిపారుల శాఖ డిఈ శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇల్లు రాలేదని వ్యక్తి ఆత్మహత్య

**యాచారం మే 30(ప్రజాక్షేత్రం):**ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆవేదనతో ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, చిం తపట్లలో శుక్రవారం చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెం దిన దొడ్డి అశోక్ (45) ఇందిరమ్మ ఇల్లు్లు రాకపోవడంతో తీవ్ర మనస్థాపంతో తన ఇంట్లో సీలింగ్ ప్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందిరమ్మ ఇల్లు్లు రాకపోవడంతోనే ఆత్మహత్య చేసుకొంటున్నట్లు తన చేతపై రాసి చనిపోయాడు. విషయం తెలుసుకొన్న గ్రామస్థులు, మృతుని బంధువులు పంచాయతీ కార్యాలయం ఎదుట మృతదేహాన్ని ఉంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మృతునికి భార్య, ముగ్గురు పెండ్లికాని కుమార్తెలు ఉన్నారు. ఎసిపి రాజు, సిఐ నందీశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐ మధు సంఘటనా స్థలానికి చేరుకొని మృతునికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చా రు. దీంతో వారు ఆందోళన విరమించారు. కాగా, అశోక్ మరణం ఆత్మహ త్య కాదని బిఆర్‌ఎస్ యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి ఆరోపించా రు. బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్‌తో కలిసి ఆయన మృతదేహాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం భీమ్ భరత్

**చేవెళ్ల మే 30(ప్రజాక్షేత్రం):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులకు చేవెళ్ళ నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్ ప్రారంభించారు. ఈ స్కీమ్ ద్వారా అర్హతులైన పేదలందరికీ సొంత ఇల్లు కల నెరవేరింది అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ తమ్మలి మానయ్య, చేవెళ్ళ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచులు మాడి వెంకట్ రెడ్డి, వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి అంకుర్ ఆసుపత్రిలో మరో ఘటన



**కూకట్పల్లి మే 30(ప్రజాక్షేత్రం):**కూకట్పల్లిలోని అంకుర్ ఆసుపత్రి సిబ్బంది, వైద్యుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. మూడు రోజుల క్రితం డెలివరీ కోసం వచ్చిన ఘటన మరువకముందే మరో నిండు చూలాలు సిబ్బంది నిర్లక్ష్యానికి గురై అవస్థలు పడుతుంది. బాధిత మహిళ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిజాంపేటలో నివసిస్తున్న సంధ్య(26) అనే మహిళ ఈనెల 22వ తేదీన అంకుర్ ఆసుపత్రిలో డెలివరీ కోసం చేరింది. అదే రోజు డాక్టర్స్ సిజేరియన్ చేస్తే ట్విన్స్ పుట్టారు. ఆ తర్వాత సంధ్యను ఐసీయూకు షిఫ్ట్ చేశారు. ఈమె చలి ఎక్కువగా ఉందని చెప్పటంతో రెండు కాళ్లకు సిబ్బంది హీట్ ప్యాడ్స్ కట్టారు. ఆ తర్వాత ఈ విషయం మర్చిపోయారు. అరగంట తర్వాత బాధితురాలికి మత్తు వదిలి కేకలు పెట్టటంతో సిబ్బంది వచ్చి హీట్ ప్యాడ్స్ తీసేశారు. అప్పటికే సంధ్య రెండు కాళ్లు బొబ్బలు ఎక్కి, చర్మం ఊడిపోయింది. ప్రస్తుతం ఆమె అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని కూకట్పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పేషంట్ పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసుపత్రి సిబ్బంది. యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలి బంధువులు కోరుతున్నారు.

# మరకత శివలింగ ఆలయ పూజారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు






- **నిజాలు బయటపెట్టిన ఆలయ నామకరణ శ్రీ కారకుడు ఆర్ నరేష్ కుమార్**
- **దయాకర్ అసలు చరిత్ర బట్టబయలు**
- **అంతర్జా అంతర్జాతీయ మరకత శివలింగం ప్రచార చైర్మన్ గా, ప్రకటించుకున్న ఘనుడు**
- **ఆ పదవి ఎవరు ఇచ్చారో, సమాజానికి తెలియజేయాలి.**
- **శంకరపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మరకత శివలింగ శ్రీకారకుడు నరేష్,**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30(ప్రజాక్షేత్రం):**అంతర్జాతీయ, మరకత, శివలింగ ప్రచార కమిటీ, చైర్మన్ గా, దయాకర్ రాజుకు అధికారికంగా ఇచ్చిన పత్రాన్ని సమాజానికి తెలియ పరచాలని బరకగా మరకత శివలింగ శ్రీ కారకుడు, సేవా ఫౌండేషన్ అధ్యక్షులు, ఆర్ నరేష్ కుమార్, శంకర్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కొన్ని, నిజాలు, బయట పెట్టారు. ఆయన మాట్లాడుతూ 1999లో తాను ఆంధ్రభూమి దినపత్రికలో విలేకరిగా పని చేసినప్పుడు, ఎల్లకొండ శివపార్వతుల ఆలయం, ఎన్కతల శనీశ్వరుని ఆలయం, మదాపురం శనిగట్ ఆలయాల గురించి అనేక ప్రత్యేక కథనాలు వార్తలు రాశారని తెలిపారు. ఆ వార్తలు ఎంతో జనాధారణ పొందగా అప్పుడు అతని సోదరుడు శ్రీరాములు అనే వ్యక్తి వేరే మండలాల, గుడుల గురించి వార్తలు రావడంతో, శంకర్ పల్లి మండలంలోని చందిప్ప గ్రామ శివారులో ఎంతో ధననీయ వాతావరణంలో ఓ చిన్న పాడుబడిన గదిలో ఉన్న శివలింగం గురించి వార్తలు రాస్తే బాగుంటుందని సల ఇచ్చారన్నారు. అదేవిధంగా గుడి వెలుగులోకి వస్తుందని చెప్పడంతో ఈ విషయం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు, అలా 2007 సంవత్సరంలో శివరాత్రి రోజున చెందిప్ప గ్రామానికి వెళ్లి స్థితిల వ్యవస్థలో ఉన్న ఆ గుడి ప్రాంతాన్ని చూసి తన మనసుకు చలించిందని వాపోయాడు. అనంతరం తన పాత్రికేయ వృత్తి తో పాటు మరుగున పడ్డ శివలింగం అభివృద్ధికి పాల్పడుతూ ధర్మకర్తగా సేవలు అందించినట్లు చెప్పారు. కోటి దీపోత్సవంలో తనకు ధర్మకర్తగా సేవలందించినట్లు చెప్పారు, కోటి దీపోత్సవంలో తనకు ధర్మకర్తగా అవార్డు కూడా లభించడంతో తెలంగాణ రాష్ట్ర కర్తగా సేవలు అందించినట్లు చెప్పారు, కోటి దీపోత్సవంతో తనకు ధర్మకర్తగా అవార్డు కూడా లభించకపోవడంతో తెలుగు రాష్ట్రాలకు మరింత శివలింగం గురించి ఆలయ ప్రత్యేక గూర్చి పరిచయం అయిందన్నారు, అంతకంటే ముందే దేవాలయం పేరిట తన సొంత డబ్బుతో అనేక వెబ్సైట్ ను ఏర్పాటు చేసి ప్రచారం చేసి మరింత వెలుగులోకి తెచ్చానని స్పష్టం చేశారు, ఈ తరుణంలో దయాకర్ రాజు, అనే ఒక వ్యక్తిని నాతోటి ఇద్దరు పాత్రికేయ మిత్రులు, సురేందర్, దివాకర్ల, తనకు పరిచయం చేశారని అన్నారు. అతికొద్ది మంది విఐపీలు తెలుసుకొని 50 లేదా 60000 ఖర్చు చేస్తే గుడిక మరింత ప్రచారం అవుతుందని అనగా ముందుగానే ప్రచారంలో ఉన్న గుడికి మరింత ప్రచారం అవుతుందని చెప్పాడని వివరించారు, అప్పుడు తమ దుకాణం నుండి డబ్బులు ఖర్చు చేశానని చెప్పారు, అంతేకాకుండా వీఐపీలు వచ్చినప్పుడు అల్లా ఇతను నా నుండి దయాకర్, తన మందుకు విందులకు కూడా డబ్బులు అడిగి తీసుకునేవాడు, అని వెల్లడించారు, తమకు అనుమానం వచ్చి మిత్రుడు జయరాం రెడ్డితో అడిగించగా విఐపీ లతో మాకేం డబ్బులు వస్తున్నాయా నరేష్ అన్నకు అధిక భారం పడుతుంది. అప్పులు అవుతున్నాయని దయాకర్ నిలదీయగా డబ్బులు తిరిగి ఇస్తానని ఒప్పుకున్నట్లు చెప్పారు, అనంతరం కొద్ది రోజులకు దయాకర్ చందిప్ప గ్రామానికి వెళ్లి కొద్ది మందితో కలిసి విభిన్న రాజకీయాలు చేస్తూ ఆలయమంతా తనదేనట్లు చలామని అయ్యేందుకు ప్రయత్నించాడు, అతను మరకత శివలింగ ప్రచార చైర్మన్ అనే పదవిని పొందినట్లు పలు పత్రికల్లో వార్తలు వచ్చాయి స్పష్టం చేశారు, మరి ఎన్ని మరకత శివాలయాలు కట్టి అభివృద్ధి చేశాడు. ఇతనికి అంతర్జాతీయ మరగత శివలింగ ప్రచార చైర్మన్ అనే పదవిని దేవాదాయ శాఖ వారు ఇచ్చారని నరేష్ కుమార్ సూటిగా ప్రశ్నిస్తున్నాడు ఏ రాష్ట్రస్థాయి ఆధ్యాత్మిక మహానుభావులు ఇచ్చారని పత్రికల్లో వేయించుకుంటూ అసత్య ప్రచారం చేయించుకుంటున్న కుంటున్నారని మండిపడ్డారు, ఇతను దీనికి సంబంధించిన అధికార ధ్రువీకరణ పత్రాలను రెండు సంవత్సరాలకి పొంది ఉంటే తక్షణమే వాటిని ప్రజలకు రుజువు చేయించాలని సమాజానికి తెలియజేయాలని తేల్చి అడిగారు పూర్తి నిజాలు ప్రజలకు తెలిసేందుకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు శంకర్ పల్లి పోలీసులు పూర్తి విచారణ చేసి అతని బండారం బయటపెట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండిపడ్డారు.

## ఎరువుల షాపుల్లో పోలీసుల తనిఖీలు

**సిద్ధిపేట అర్బన్మే 30(ప్రజాక్షేత్రం):** సిద్ధిపేట టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్న సీడ్స్, ఫర్టిలైజర్ షాప్ లో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ అర్బన్ వ్యవసాయ అధికారి శ్రీనాథ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువుల మందులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలని సూచించారు. కుల్ల విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు. ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీలలో టూటౌన్ ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోయిన వంద ఫోన్లు రికవరీ



**సిద్దిపేట అర్బన్మే 30(ప్రజాక్షేత్రం):** పడిపోయిన, దొంగలించబడిన (100) ఫోన్లను టెక్నాలజీతో రికవరీ చేసి కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సంబంధిత బాధితులకు అందజేశారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)లో డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సెల్ఫోన్ పోయిందా. అయితే టెన్షన్ పడకండి.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా.. ఎక్కడైనా పోగొట్టు. కున్నా.. ఎవరైనా దొంగిలించినా.. ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్). సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని సీపీ తెలిపారు. సీఈఐఆర్ వర్టికల్ సిబ్బంది 26 మంది కానిస్టేబుళ్లు ఫోన్ల రికవరీలో ప్రతిభ కనబరిచినందుకు అభినందించి అప్రిసియేషన్ సర్టిఫికెట్ను పోలీస్ కమిషనర్ అందజేశారు. ఫోన్లు దొరికిన బాధితులు ఆనందం వ్యక్తం చేసి మాట్లాడుతూ పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము, కానీ సిద్దిపేట పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి పోలీస్ కమిషనర్, పోలీస్ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, సీఈఐఆర్ మానిటర్ మహిళ కానిస్టేబుల్ స్వప్న, ఐటీ సెల్ సిబ్బంది స్వామి, రాజిరెడ్డి, హరీష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు కోసం హోర్డింగ్ ఎక్కిన యువకుడు

**హనుమకొండ మే 30(ప్రజాక్షేత్రం):** ఇల్లు ఇవ్వాలని మౌలిక హక్కు కోసం ఓ యువకుడు చేసిన నిరసన ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. హన్మకొండ కు చెందిన పాషా అబ్దుల్ అనే యువకుడు తనకు ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంపై తీవ్ర నిరాశతో పోలీస్ హెడ్‌క్వార్టర్ ఎదుట హోర్డింగ్ ఎక్కి నిరసన వ్యక్తం చేశాడు. అధికారుల నిర్లక్ష్యం, ప్రజా పాలన లోపాలను ఈ సంఘటన మరోసారి వెలుగులోకి తెచ్చింది. రాంనగర్‌కు చెందిన పాషా అబ్దుల్ తండ్రి నాలుగేళ్ల క్రితం హోంగార్డుగా విధుల్లో ఉండగానే మృతిచెందారు. అప్పటి నుంచి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటున్నామని, అయినా ప్రభుత్వం కనీస నివాసం కూడా కల్పించలేకపోతుందా..? అని ఆవేదనతో యువకుడు అధికారులను ప్రశ్నిస్తున్నాడు.

**ప్రజా పాలనలో దరఖాస్తులు ఇచ్చినకూడా పట్టించుకోని అధికారులు..**

ఇందిరమ్మ ఇల్లు కోసం పాషా ఇప్పటివరకు ప్రజా పాలనలో అనేక సార్లు దరఖాస్తు చేశానని, కానీ ప్రతి సారీ అధికారుల నుంచి ఇంకాస్త వేచి చూడండి అనే సమాధానమే వస్తుందని వాపోయారు. చేయూత ఆశించి విన్నపాలు పెట్టినా, పట్టించుకోవడమే లేదంటే, ఇదేనా ప్రజా పాలన..? అంటూ తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చారు.

**హోర్డింగ్ పై ఎక్కి ఆవేదన వ్యక్తం.. చివరికి దిగిపోయిన యువకుడు..**

శుక్రవారం ఉదయం హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్ ఎదురుగా ఉన్న హోర్డింగ్‌పై ఎక్కిన పాషా అబ్దుల్ తన నిరసనను గట్టిగా వ్యక్తం చేశాడు. స్థానికులు, పోలీసులు అతన్ని నచ్చజెప్పి కిందికి దించారు. అయినా, అతని మనోవేదన మాత్రం అక్కడే ఉండిపోయింది. ఈ సంఘటనకు ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది. ఇది కేవలం పాషా సమస్య కాదు, మరెన్నో కుటుంబాల కథ, పథకాలు ఉన్నా.. అమలు లేకపోతే సామాన్యుడికి ప్రయోజనం ఏమిటన్నదే ఈ సంఘటన ద్వారా స్పష్టమవుతోంది.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):**

కోహెడ మండలం కేంద్రం లోని రైతువేదికలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొహెడ మండలం లో 392 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను అందజేసినట్లు తెలిపారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఆర్డీవో రామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, పిడి హౌసింగ్ దామోదర్ రావు, డి ఎం సివిల్ సప్లై ప్రవీణ్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ చిత్రంగా కల్కి

హైదరాబాద్ మే 30(ప్రజాక్షేత్రం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 14 ఏళ్ల విరామం తర్వాత తిరిగి సినీ పరిశ్రమకు ప్రతిష్ఠాత్మక గౌరవాన్ని అందించేందుకు ముందుకొచ్చింది. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024 ప్రకటనతో తెలుగు సినిమా పరిశ్రమలో కొత్త ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నటి జయసుధ జ్యూరీ ఛైర్‌పర్సన్‌గా, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి మీడియా సమావేశంలో విజేతలను ప్రకటించారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1,248 నామినేషన్లు వచ్చాయి, వీటిని 15 మంది సభ్యులతో కూడిన జ్యూరీ పరిశీలించి విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి 2023 వరకు సెన్సార్ అయిన చిత్రాలను పరిగణనలోకి తీసుకుని, ఏటా ఒక ఉత్తమ చిత్రానికి అవార్డులు ప్రకటించారు. 2024 సంవత్సరానికి సంబంధించి 11 కేటగిరీల్లో అవార్డులు అందజేశారు.

**నటుడిగా అల్లు అర్జున్**
**హీరోయిన్ గా నివేదా థామస్**
**గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రకటన**





## 2024 ఉత్తమ చిత్రాలు :

మొదటి ఉత్తమ చిత్రం: కల్కి 2898 AD
రెండవ ఉత్తమ చిత్రం : పొట్టేల్
మూడవ ఉత్తమ చిత్రం : లక్కీ భాస్కర్
ఉత్తమ నటీనటులు, టెక్నికల్ అవార్డులు :
ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి : నివేదా థామస్ (35 ఇది చిన్న కాదు)
ఉత్తమ దర్శకుడు : నాగ్ అశ్విన్ (కల్కి 2898ఏడీ)
ఉత్తమ సహాయ నటుడు : ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి : శరణ్యా ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ సంగీత దర్శకుడు : బీమ్స్ (రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడు : సిద్ శ్రీరామ్ (ఊరి పేరు భైరవకోన)
ఉత్తమ నేపథ్య గాయని : శ్రేయా ఘోషల్ (పుష్ప 2)
ఉత్తమ హాస్యనటులు : సత్య, వెన్నెల కిశోర్ (మత్తువదలరా 2)
ఉత్తమ బాలనటులు : మాస్టర్ అరుణ్ దేవ్, బేబీ హారిక (35 చిన్న కథ కాదు)
ఉత్తమ కథా రచయిత : శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి)
ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత : వెంకి అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ గేయ రచయిత : చంద్రబోస్ (రాజు యాదవ్)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ : విశ్వనాథ్ రెడ్డి (గామి)

గద్దర్ అవార్డులలో ఎన్టీఆర్, పైడి జయరాజ్, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డిచక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య పేర్లతో ప్రత్యేక అవార్డులు ప్రకటించారు. ఈ అవార్డులు తెలుగు సినిమా చరిత్రలో గుర్తుండిపోయే దిగ్గజాలను సమ్మానించేందుకు రూపొందించారు.



## 'రాజాసాబ్" మూవీ టీజర్‌కు మూహూర్తం ఫిక్స్..!!

రెబల్ స్టార్ ప్రభాస్ మారుతీ దర్శకత్వంలో నటిస్తున్న భారీ పాన్‌ఇండియా సినిమా 'ది రాజాసాబ్' టీజర్ విడుదలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఈ సినిమా టీజర్‌ను జూన్ 6న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ వార్త ఫ్యాన్స్‌లో భారీ ఉత్సాహాన్ని నింపుతోంది. దర్శకుడు మారుతి రూపొందిస్తున్న ఈ చిత్రం, ప్రభాస్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందని అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా టీజర్ ను హిందీ బెల్ట్‌లో 'హౌస్‌ఫుల్ 5' సినిమాతో పాటు థియేటర్లలో విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా టీజర్ కోసం భారీ థియాట్రికల్ లాంచ్ ప్లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌లో ప్రభాస్ మినహా చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఈ టీజర్‌లో ప్రభాస్ కొత్త లుక్, డైలాగ్‌లు ఫ్యాన్స్‌ను ఆకట్టుకునేలా ఉంటాయని అంటున్నారు. ఈ సినిమా టీజర్ జూన్ 6న విడుదల కానుండటం ఫ్యాన్స్‌కు పండగలా మారనుంది. ప్రభాస్ స్వాగ్, మారుతి డైరెక్షన్, థమన్ సంగీతంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులను సృష్టించే అవకాశం




## రవితేజ మాస్ జాతర షురూ



టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ తన 75వ సినిమాగా "మాస్ జాతర"తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాకు యంగ్ డైరెక్టర్ భాను భోగవరపు దర్శకత్వంలో శ్రీలీల ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.గతంలో 'ధమాకా' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న రవితేజ – శ్రీలీల కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉంది. తాజాగా ఈ సినిమా నుండి ఆర్డిపోయే అప్డేట్ ఇచ్చారు చిత్రబృందం. ఈ సినిమా వినాయక చవితి సందర్భంగా 2025 ఆగస్టు 27న థియేటర్లలో విడుదల కానుందని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై సూర్యదేవర నాగవంశీ మరియు సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. రవితేజ గత కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో, 'మాస్ జాతర'పై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'క్రాక్' మరియు 'ధమాకా' వంటి సినిమాలు తర్వాత రవితేజ మరోసారి తన మాస్ ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి ఈ సినిమా కీలకం కానుంది.

## విజయ్ ఇంట్లో రష్మిక..

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ – నేషనల్ క్రష్ రష్మిక మధ్య ఉన్న ప్రేమ గురించి సోషల్ మీడియాలో ఎప్పటినుంచో చర్చలు జరుగుతున్నాయి. విజయ్ – రష్మిక కలిసి రెస్టారెంట్లలో, విమానాశ్రయాల్లో, వెకేషన్‌లలో కనిపిస్తూనే ఉంటారు. ఇటీవల ముంబై విమానాశ్రయంలో వీరిద్దరూ వేర్వేరుగా కనిపించిన ఫోటోలు కూడా వైరల్ అయ్యాయి. వీరిద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాలతో అభిమానులను ఫిదా చేసిన సంగతి తెలిసిందే. అయితే వీరిద్దరూ ఆఫ్‌స్క్రీన్ కెమిస్ట్రీ కూడా ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతోంది. తాజాగా విజయ్ దేవరకొండ తల్లి మాధవి దేవరకొండ ఇచ్చిన చీర కట్టుకుని, విజయ్ ఇంట్లో రష్మిక చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.రష్మిక మందన్నా, విజయ్ దేవరకొండ తల్లి మాధవి ఇచ్చిన అందమైన చీరను ధరించి, విజయ్ ఇంట్లో జరిగిన ఫోటోషూట్‌లో మెరిసిపోయింది. ఈ ఫోటోలను రష్మిక స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. ఈ చీర గురించి రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ.. ఈ కలర్, ఈ స్థలం, ఒక అందమైన మహిళ నాకు గిఫ్ట్ గా ఇచ్చిన ఈ చీర, ఈ ఫోటోలు తీసిన వ్యక్తి ఇలా ఇందులో ప్రతి అంశం లైఫ్ లో భర్తీ చేయలేనివి అని రష్మిక పేర్కొంది.. ఈ పోస్ట్‌తో రష్మిక మరియు విజయ్ కుటుంబం మధ్య ఉన్న బంధం మరోసారి అభిమానుల దృష్టిని ఆకర్షించింది. రష్మికకు విజయ్ కుటుంబంతో ఉన్న సన్నిహిత సంబంధం ఈ ఫోటోలతో మరోసారి బయటపడింది. విజయ్ తల్లి మాధవి గతంలో 'డియర్ కామ్రేడ్' సినిమాలో అతిథి పాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. వీరిద్దరి పెళ్లి కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.





## దీపికాకు సపోర్ట్ చేస్తున్న తమన్నా.. అసలు విషయమిదే!

కొన్ని రోజులుగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమెకు సంబంధించిన ఓ పోస్ట్‌కు ఇన్‌స్టాలో తమన్నా లైక్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీపికాకు ఆమె సపోర్ట్ చేస్తున్నారంటూ కథనాలు వెలువడ్డాయి. దీనిపై మిల్కీబ్యూటీ స్పందించారు. తన ఇన్‌స్టా స్టోరీలో వివరణ ఇచ్చారు."తనకు తానుగా పోస్ట్‌లను ఇన్‌స్టాగ్రామ్ ఎలా లైక్ చేస్తుందో చెబితే బాగుంటుంది. ఎందుకంటే ఈ విషయం తెలియని కొందరు దీన్ని పెద్ద వార్తలాగా ప్రచారం చేశారు. నేను పూర్తి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి" అని క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆ పోస్ట్‌ను తమన్నా కావాలని లైక్ చేయలేదని స్పష్టమవుతోంది.

**అసలేం జరిగిందంటే..**

దీపికాకు చెందిన పాత వీడియోని తాజాగా ఓ అభిమాని షేర్ చేశారు. అందులో ఆమె ఓవర్ టైమ్ పనిచేయడం, ప్రపంచంలో ఉన్న లింగ అసమానతలతో పాటు మరికొన్ని విషయాల గురించి మాట్లాడారు. ఈ పోస్ట్‌కు తమన్నా లైక్ కొట్టినట్లు ఆ అభిమాని ఓ స్క్రీన్ షాట్‌ను షేర్ చేశారు. దీంతో ఆమెకు తమన్నా సపోర్ట్ చేస్తున్నారంటూ కథనాలు వచ్చాయి. తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ఒక స్టార్ డైరెక్టర్ చేసిన కామెంట్స్ దీపికాను ఉద్దేశించే అంటూ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో తమన్నా ఆమెకు సంబంధించిన పోస్ట్‌ను లైక్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330